Vol. I
No. 2

20th March, 1967.
(Monday)
29th Phalgun, 1888 S. E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

### CONTENTS

| | PAGES |
|---|---|
| Members sworn. .. | 11 |
| Election of Speaker. .. | 11 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF
ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS,
[illegible] HYDERABAD-[illegible]

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

*Second day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

Monday, the 20th March 1967.

The House met at Half Past Eight of the Clock.

[ Mr. Temporary Speaker in the Chair ]

Mr. Temporary Speaker :–Hon. Members who have not made and subscribed an oath or affirmation on 18 th March, 1967, may take the oath or affirmation now.

### MEMBERS SWORN

| | |
|---|---|
| Sri G. Mahalakshmi | (Nagaram) |
| Sri G. Ramulu | (Mydarm) |
| Sri P. Sanyasirao | (Visakhapatnam) |
| Sri P. Venkata Reddy | (Kanigiri) |

### ELECTION OF SPEAKER

Mr. Temporary Speaker :–Under Rule 7 of the Andhra Pradesh Legislative Assembly Rules, I have to first read out the names of the members who have been duly nominated for the Speakership together with those of their Proposers and Seconders. They are :

| | | |
|---|---|---|
| 1. | Name of the candidate | Sri B. V. Subba Reddy |
| | Name of the proposer | Dr. M. N. Lakshminarasayya |
| | Name of the seconder | Sri K. S. Narayana |
| 2. | Name of the candidate | Sri B. V. Subba Reddy |
| | Name of the proposer | Sri M. V. S. Subba Raju |
| | Name of the seconder | Smt. J. Kumudini Devi |
| 3. | Name of the candidate | Sri B. V. Subba Reddy |
| | Name of the proposer | Sri J. Chokka Rao |
| | Name of the seconder | Sri V. Ramaswamy Reddy |

As only one member, namely, Sri B. V. Subba Reddy has been nominated under Rule 7 of the Andhra Pradesh Legislative Assembly Rules, I declare that he is duly elected. (Loud Cheers)

I am grateful and sincerely thank you all for your wholehearted co-operation in conducting the proceedings of the House. I wish you success in future deliberations. It only remains for me to tender to Sri B. V. Subba Reddy my sincere and hearty congratulations.

I now request Sri B. V. Subba Reddy to occupy the Speaker's chair. (Cheers) I request the Chief Minister and the Leaders of the other Parties to conduct Sri B. V. Subba Reddy to the Chair.

(Escorted by Chief Minister, Sri K. Brahmananda Reddy, and the Leaders of Opposition, Sri G. Latchanna, Sri T. Nagi Reddy, Sri S. Vemayya and Sri A. Madhava Rao, amidst cheers, Sri B. V. Subba Reddy occupied the Chair)

[Mr. B. V. Subba Reddy Speaker in the Chair]

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి):- అధ్యక్షా! నూతనంగా ఎన్నికైనటువంటి ఈ శాసనసభ తమరిని ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకొని తన గౌరవాన్ని పెంపొందించుకున్నదని నేను అభిప్రాయపడుతున్నాను. (హర్షము) గత అయిదు సంవత్సరములుగా తమరు సభాధ్యక్షులుగా ఉండి ఈ శాసన సభయొక్క కార్యక్రమాలు, జయప్రదముగా, గౌరవప్రదముగా, హుందాగా నిర్వహించారన్న మాట అందరికి తెలిసినదే. పోయినసారి, దేశంలో అనేక శాసన సభలలో ఏ విధముగా ఉన్నా, ఇక్కడ మాత్రం పార్లమెంటరీ డెమాక్రసీ యొక్క సంప్రదాయాలను సక్రమంగా నిర్వహించి, జరిగినటువంటి చర్చలలో ఒకరినొకరు విమర్శించుకోవలసి యున్నప్పటికీ, గౌరవంగా కార్యక్రమాలు నిర్వహించుకొనిన కారణంగా దేశంలోనే ఈ శాసనసభకు కీర్తిప్రతిష్టలు వచ్చినవని మనవిచేస్తున్నాను. పార్లమెంటరీ డెమోక్రసీలో నమ్మకము ఉన్న మనము Constitution లో ఏర్పరచుకున్న ప్రకారం సక్రమంగా జరుపుకోవాలనుకున్నప్పుడు, లోపాలను కనిపెట్టి సరిదిద్దుకోవాలనుకున్నప్పుడు సరియైనటువంటి, న్యాయమైనటువంటి విమర్శలతో దేశాభ్యున్నతికి ఉపయోగకరమైన విమర్శలతో మనము జరుపుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. నాకు పోయిన శాసన సభలో ఉన్న అనుభవాన్ని బట్టి, ముఖ్యంగా oppo ition party లో ఉన్న గౌరవనీయ సభ్యులు ఎన్ని విషయాలపైన వారు విమర్శలు చేసినప్పటికీ అవిచాలా impersonal గా ఉండినవి; మాలోపాలను సరిదిద్దుకొనుటకు ఉపయోగపడినవి. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు వారియొక్క అభివృద్ధి కార్యక్రమాల్లో సహాయపడేట్టుగా ఉండినవి అందుకని నేను అప్పుడే వారికి కృతజ్ఞతలు చెప్పినాము. ఇంకొకసారి ఇక్కడయున్న శాసనసభ్యులందరికి మనవిచేస్తున్నాను. Opposition సభ్యులైనప్పటికీ వారియొక్క విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తూ, లోపాలను మాకు చెబుతూ, మనం ఈ శాసనసభావేదికనుండి బయటపడుతూ వచ్చినప్పుడే, మన కార్యక్రమాలను, ప్రభుత్వం తరఫున, అధికారపక్షం తరఫున కూడా సక్రమంగా నిర్వహించుటకు అవకాశం దొరుకుతుందని నేను అనుకొంటున్నాను. గౌరవనీయ సభ్యులు సభాధ్యక్షులకు ఇదివరలో ఎట్లాగైతే గౌరవాన్ని చూపించినారో అదేమాదిరి గౌరవాన్ని చూపించుకుంటూ సభాధ్యక్షుడు ఇచ్చునిర్ణయాలకు మనముకూడ గౌరవంచూపుతూ, ఇక్కడ

అనవసరమైన ఉద్రేకాలు, ఆవేశాలు లేకుండా కార్యక్రమాలు జరుపుకొన్నప్పుడు ఇదివరకటి కీర్తి ప్రతిష్టలు నిలుపుకొనుటయేగాక, ఇంకా పెంపొందించుకొనే అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను.

దేశంలో 4వ జనరల్ ఎన్నికలు అయినతరువాత ఒకేపార్టీ అధికార పక్షంలో ఉండకుండా అనేకరకాలైన ఇతరపార్టీలు—ఒకపార్టీ కానివ్వండి, కొన్ని పార్టీలుకలసి కానివ్వండి ప్రభుత్వాలను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భములో ఎంతో జాగ్రతగా, నేను ఇదివరకే చెప్పినట్లు మనగౌరవాన్ని పెంపొందించుకొనుటయేగాక, వారుచేసే కార్యక్రమాలుగాని పద్ధతులు మనస్సులో పెట్టుకొని మనము చేయవలసినటువంటి చాలా గొప్పకార్యక్రమాలు, ఇంకా ఎదురుకోవలసినటువంటి గడ్డుసమస్యలనుగూడ మనము కంపేరుచేసి చూచుకొని కార్యక్రమాలను నిర్వహించుకోవలసిన అవసరం ఉన్నది.

నేను ఇదివరకు మాదిరిగానే దేశప్రజలను ఎదుర్కొనేటటువంటి ముఖ్యమైన సమస్యలను మీ అధ్యక్షత క్రింద మీ సలహాలక్రింద అపోజిషన్ నాయకుల యొక్క యింకా మా పార్టీలోని పెద్దలందరియొక్క సలహాలపైన పరిష్కరించుకోవాలని అనుకుంటున్నాను. అందరితో సంప్రదింపులు చేసి ఎప్పటికప్పుడు వారి అభిప్రాయాలతో నియర్‌నెస్ పెట్టుకొని మనలను ఎదుర్కొనేటటువంటి సమస్యలను పరిష్కరించుకోవాలని అనుకుంటున్నాను. ఏ భావముతోనైతే నేనిది మనవిచేశానో ఆ భావముతోనే అందరూ నాతో సహకరించి మన రాష్ట్రప్రజలపట్ల మనము చేయవలసినటువంటి కార్యక్రమానికి దోహదం చేస్తారని విశ్వసిస్తున్నాను.

అధ్యక్షా! తమతో మా పరిచయము చాలా దీర్ఘమైనది. 40 సంవత్సరముల పరిచయము. స్నేహితునిగా సహచరునిగా యింకా అనేక విధములుగా నాకు పరిచయమున్నది. పెద్దలైన మీతో చాలా కాలముగా నాకు పరిచయముండు అదృష్టము కలిగినది. అనేక కార్యక్రమములలో మీతో పనిచేసిన అనుభవము నాకున్నది. నాకు మీతో యింత సుదీర్ఘమైన పరిచయం ఉండడంవలన మీ గురించి విశేషముగా చెప్పుటకు వెలితిగా ఫీలవుతున్నాను. ఏమయినప్పటికినీ మీ ఏకగ్రీవ ఎన్నిక నాకే కాదు, సభలో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా చాలా సంతోషము కలిగించినదని మనవిచేస్తున్నాను. ఇదివరలో ఎటుల తాము కార్యక్రమములను నిర్వహించిరో అదే మాదిరిగా ఇక ముందు కూడా నిర్వహించవలెనని ప్రతి ఒక్కరకు ఉన్నది. అపోజిషన్ పార్టీలలో ఉన్న సభ్యులకు మీరు యెక్కువ అవకాశాలు ఇస్తారు. మేము చెప్పినా చెప్పకపోయినా వారిని చూచినట్లే అధికారపార్టీలోని వారిని కూడా చూచుకొనవలసినదని నేను మీకు మనవిచేస్తూ మరొక పర్యాయము నా తరపున సభ్యులందరి తరపున కంగ్రాట్యులేషన్స్ అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— అధ్యక్షా! తమయొక్క ఏకగ్రీవ ఎన్నిక గురించి ఎవరు ఏ వ్యాఖ్యానం చేయవలసిన అవసరం లేదు. గత అయిదు ఏండ్ల కాలంలో సభాధ్యక్షులుగా మీరు మన ఆంధ్ర శాసనసభకు సంపాదించి పెట్టిన

ప్రతిష్ఠ గౌరవమే దానికి ప్రబలమైన తార్కాణం అని నేను భావిస్తున్నాను. అంతే కాకుండా ఈనాడు ప్రతిపక్షాలుగా ఉన్నవారు శాసనసభ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరుపుకోవాలని సంకల్పించారు అంటే — ఈ శాసనసభ అధ్యక్షస్థానం పార్టీ రాజకీయాలకు అతీతమైనదిగా గుర్తించి గౌరవించిన చర్య అనే సంగతి నేను ప్రత్యేకంగా మనవి చేయవలసిన పనిలేదు. ఈ సందర్భంలో యిటీవల జరిగిన సంఘటనలు మీరు గమనించి ఉంటారని నేను ఆశిస్తున్నాను. కేరళలో శాసనసభా అధ్యక్షులుగా ఎన్నికైన సోషలిస్టుపార్టీ పెద్దలు నాకు పార్టీలతో సంబంధంలేదు అని పార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన సంగతి తమకు తెలుసు. అంతే కాకుండా మన ఆంధ్రదేశంలో ఏకైక నాయకులు అని కాంగ్రెసుమిత్రులు అందరిచే చెప్పబడి, ఆంధ్రదేశంలో నాయకులుగా ఉండి, కేంద్రంలో ఉక్కుమంత్రి అయి మరొక మంత్రి అయి ఈ నాడు అధ్యక్షులుగా ఉండిన సంజీవరెడ్డిగారు కూడ లోక్‌సభకు అధ్యక్షత వహించిన మరుక్షణమే కాంగ్రెసుపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిస్తున్నాను అని ప్రకటించినది తమరు గమనించే ఉంటారు. ఇకముందు భగవంతుడు అవకాశం కల్పిస్తాడని నేను ఆశిస్తున్నాను. మీరు రాబోయే కాలంలో పార్టీపక్షంగా కాకుండా స్వతంత్ర సభ్యుడిగా ఎన్నుకొనే అవకాశం ఉంటుందని, ఆవిధమైన సాంప్రదాయాన్ని, యిదివరకు అనాకలింగంగారు మద్రాసులో ఏర్పాటు చేసిన సాంప్రదాయాన్ని ఆంధ్రప్రదేశ్ రాజకీయ రంగంలో మీరు ఏర్పాటు చేస్తారని మేము ఆశించడంలో ఎలాంటి పొరపాటు ఉండదని మీరు అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను. గత అయిదు ఏండ్లు ఒక ప్రతిష్ఠను, స్థాయిని, పాలంబాతనాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభకు కల్పించిన మీకు ఏవిధంగా ఉండవలెనో యిక్కడ సలహాలు చెప్పడానికి ఎవరైనా పూనుకుంటే అది అతిశయోక్తిగా ఉంటుందేమో, అది అనవసరమైన ప్రసంగం అవుతుందేమోనని నేను అనుకుంటున్నాను. ప్రతిపక్షాలకు ఎక్కువ అవకాశం యిస్తూనే ఉంటారు, అలాగే చేస్తారని అనుకుంటున్నాను అని ముఖ్యమంత్రిగారు అనే మాటలోనే యివ్వకుండా ఉండాలనే భావం అందులోనే స్ఫురిస్తుందేమో నాకు తెలియదుగాని. మొత్తంమీద శాసనసభ అధ్యక్షులు అనేవారు, అధికారపక్షం వారు చేస్తున్న చర్యలు, సాగిస్తున్న పరిపాలనలో ప్రజలకు సంబంధించి ప్రతిపక్షం ఏదైన ఒక విషయాన్ని దృష్టికి తీసుకువచ్చేటప్పుడు దానిని శ్రద్ధగా ప్రభుత్వ పక్షం పరిశీలించి సరైన సమాధానములు వచ్చే అవకాశం కల్పిస్తారని ఆశించడంలో ఎలాంటి పొరపాటు ఉండదని నేను విశ్వసిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మిమ్మల్ని అభినందిస్తూ చెప్పినదానిలో చాల సౌమ్యమైన భావాలు ఉన్నాయి అవి ఆచరణలోకి వచ్చినప్పుడు ప్రతిపక్షం కేవలం విమర్శ కొరకే కాకుండా నిర్మాణయుక్తమైన విమర్శ చేస్తుందని, అధికారపక్షం సాగిస్తున్న పరిపాలనలో ప్రజలకు ఉపయోగమైన ప్రతికార్యక్రమంలో ప్రతిపక్షము సర్వవిధాలుగా సహకరిస్తుందని చెప్పడానికి ఎలాంటి సంకోచము, సంశయములేదని మనవి చేస్తున్నాను. అధికారపక్షం వారు చెప్పిన మాటలు ఆచరణలో చూడాలి. గతకాలం ఆచరణకాలేదు. ఒకమాట యిందులో వేశారు. సంతోషించదగ్గ విషయమే. ప్రతిపక్షనాయకులతో యింతవరకు పెట్టుకొన్నవి సలహా సంఘాలు

మాత్రమే మాకు యిష్టం అయితే అంగీకరిస్తాము. యిష్టం కాకపోతే అంగీకరించము అని చెప్పిన ఘట్టాలు ఈ శాసన సభా వేదికమీదే ఉన్నాయి. అట్లా కాకుండా చాలవరకు సమీపంగా వస్తామని కొంచెం ఒక అడుగు ముందుకు వచ్చి, సమీపంగావచ్చి మళ్ళీ దూరంగాపోయే పరిస్థితి రానివ్వకుండా ఉంటారని, అధికార పక్షం నాయకులు చెప్పినమాటను. దానియొక్క spirit ను అక్షరాలలో అమలు పరుస్తారని మేము ఆశిస్తున్నాము. ప్రశ్నలు, ఉత్తరాలవిషయంలో తమరుకూడ చాల బాధపడివున్నారు. Rules మార్చాలి అని గత పర్యాయము తమరు చాల అత్యుత్సాహంతో ప్రయత్నంచేశారు. కాని సాధ్యపడలేదు. ఈమారు వెంటనే Rules Committee నొకటి, వీలయితే ఈ శాసన సభలోనే నిర్మాణంచేసి, మూడు మాసములో ఎంతో గడువు పెట్టుకొని మన శాసనసభా కార్యక్రమ నిర్వహణలో కలుగుతున్న యిబ్బందులను నివారణ చేసుకొనేందుకు ప్రయత్నం చేయవలసిందని కోరుతున్నాను. మంత్రులలో కొంతమంది పాతవారు, కొత్తవారు కొంతమంది ఉన్నారు. ప్రజాస్వామ్యంలో యింకా ఎంతమంది వస్తారో చెప్పలేము. Budget meeting అయిన తరువాత విస్తరణ చేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. కొంతమంది కొత్తమంత్రులను చూస్తామని మేము ఆశిస్తున్నాము. ఎంతమంది మంత్రులు వచ్చినా, ఇప్పుడు ఉన్న మంత్రులే ఉన్నా సభ్యులు అడిగిన ప్రశ్నలకు, దాటవేసే పద్ధతిలో కాకుండా బాధ్యతగా సరైన సమాధానాలు చెప్పాలి. మాటలలో ఉన్న సౌమ్యత చేతలలోకూడ ముఖ్యమంత్రిగారు, వారియొక్క సహచరులందరు చూపించే పద్ధతి తమయొక్క నాయకత్వంలో ఆచరణలోకి వస్తుందని ఆశిస్తున్నాము. దేశంలో యిటీవల ఎన్నికల తరువాత ప్రజాస్వామ్యం ఒక పార్టీయొక్క గుత్త అధికారంకాదు. ఇది ఒకరికే శాశ్వతమైన పట్టా కాదు. ప్రజలు, ఏ పరిస్థితులలో ఏ విధంగా పరిపాలన సాగించుకోవాలి అంటే ఆ విధంగా సాగించుకోగలుగుతారు అనే సంగతి ఈ ఎన్నికలు ఋజువుచేసినవని ముఖ్యమంత్రిగారే శెలవిచ్చారు. అటువంటి పరిస్థితులలో రాబోయే కాలంలో మనయొక్క ప్రజాస్వామ్య సాంప్రదాయాలు, మర్యాదలు ఇదివరకున్న ఉన్నతస్థాయిలో పెంచాతనంతో ఆంధ్ర ప్రదేశ్ తనయొక్క ప్రతిష్టను, తమయొక్క అధ్యక్షతలో పెంపొందింపచేసుకోగలదని ఆశిస్తూ, తమకు మా హృదయపూర్వక అభినందనలు అందజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :—అధ్యక్షా, మీరు ఈ దఫాకూడ ఏకగ్రీవంగా సభాధ్యక్షులుగా ఎన్నికైనందుకు మాపార్టీ తరఫున నా తరఫున మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. నాలుగవ సాధారణ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రిగారు శెలవిచ్చిన రీతిగా దేశంలో ఏర్పడిన అనేక రాజకీయ పరిణామాలు, ప్రజలయొక్క వాంఛ ఏ విధంగా ఉన్నదనేది పునశ్చరణ చేయనవసరం లేదు. మన అందరికీ తెలుసు. అటువంటి సందర్భంలో మనం యిక్కడ శాసన సభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అనేది గొప్ప విషయం. ఇంతకుపూర్వం మీరు శాసనసభను నడపినతీరు అందరికీ తెలుసు. పత్రికా ముఖాన యితరులకుకూడ తెలుసు. అదేరీతిగా తమరు ఈ శాసనసభను మరొక 5 సంవత్సరాలపాటు నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా నడపగలరని మేము వాంఛిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ప్రతిపక్షం వారికే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. అది

సహాయంకూడ. బలహీనుడుగా ఉన్నవాడికే tonic వగైరా యిచ్చి బలవంతులతో జత పర్చాలి. వాళ్ళు ఎటూ majorityలో వున్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పినంత అవసరంకూడలేదు. వారికి యింకా తగ్గించవచ్చు. అందువల్లసాధ్యమైనంతవరకు వారికి తగ్గించి బలహీనంగా ఉన్నటువంటివారికి, minorityగా ఉన్నటువంటి ప్రతిపక్షం వారికే మీరు అన్నివిధాల రక్షణ యివ్వాలి. వ్యవధి విషయంలో, యింక అన్ని విషయాలతోకూడ తప్పకుండా ప్రతిపక్షంవైపున ఉన్నారు. ఉంటారని ఉండవలసినదికూడ అదేనని నేను భావిస్తున్నాను. లచ్చన్నగారు చెప్పినట్లు ప్రశ్నలు మొదలైనవాటికి సంబంధించి తమరు సాధ్యమైనంతవరకు అన్నివిధాల చర్య తీసుకున్నారు. చొరవ తీసుకొని మేము అడిగేవాటికికూడ కొన్ని సందర్భాలలో మీరే అడిగి మంత్రులనుంచి రాబట్టడం జరిగింది. వారు కొన్ని ఊతపదాలు ఉపయోగిస్తారు "ఎప్పుడు చేస్తారు? As far as possible", "ఏదైన డబ్బు ఉంటే త్వరగా చేస్తారా? As and when funds permit". ఎంత త్వరగా సంవత్సరమా, నాలుగేండ్లా? As soon as or as far as possible. ఇటువంటి ఊతపదాలు పెట్టి ప్రతిపక్షాలను ఓదార్చడం, ప్రశ్నలకు జవాబులు సంవత్సరాల తరబడి రాకుండా పోవడం జరుగుతోంది. అది ఒక పద్ధతిలో సరైన సంజాయిషీ తీసుకొని వచ్చేదానికి మీరు లోగడ ప్రయత్నం చేశారు. మరికాస్త పటిష్టంగా చేయాలని కోరుతున్నాను.

ఇంక ఎస్యూరెన్సెస్ విషయం వున్నది. ఇది చాలా ప్రధానమైన విషయం. గతంలోని అనేక సమావేశాలలో యిచ్చిన ఎస్యూరెన్సెస్ వున్నాయి. దీనికొక కమిటీ వున్నది. ఎస్యూరెన్సెస్ ఎస్యూరెన్సెస్‌గానే సంవత్సరాల పర్యంతం వుండిపోతున్నాయి. ఏళ్ళ క్రిందట యిచ్చినవి, ఆరేళ్ళ క్రిందట యిచ్చినవి, అయిదేళ్ళ క్రిందట యిచ్చినవి అవన్నీ కలిపి పంపితే డిపార్టుమెంటులో పడివుంటాయి కొన్నాళ్ళు పోయాక పోతాయి. అడిగితే పోయినవి మళ్ళీ పంపించండి అంటారు. మంత్రిగారికి నేను స్వయంగా యిచ్చినవాటి విషయంలోకూడా అవి పోయాయి మళ్ళీ ఆ ఒరిజినల్ రిఫరెన్సెస్ పంపించమంటారు. ఇటువంటివాటిని తమరు జాగ్రత్తగా పరిశీలించి, యిటువంటివి జరుగకుండా అరికట్టడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. అలాగే ప్రశ్నలకు త్వరితంగా సమాధానాలు రాబట్టడానికి ఏర్పాటు చేస్తారనికూడా ఆశిస్తున్నాను. మరొకదఫా తమరు ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు నా అభినందనలు అందజేస్తున్నాను. ఇంతకంటే యీ సమయంలో మేము ప్రత్యేకంగా మనవి చేయవలసినదేమీ లేదు. తమరు అనుభవజ్ఞులు. ప్రతిపక్షంవారు తక్కువ సంఖ్యలో వున్నారుకాబట్టి తాము అన్ని విషయాలలోను సహకరిస్తారని ఆశిస్తున్నాము. మరొకసారి తమ ఏకగ్రీవ ఎన్నికకు హృదయపూర్వక అభినందనలను అందజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపూర్) :—అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అవుతారని నేను అనుకున్నాము. అందుకు కారణాలు రెండు వున్నాయి. ఈ హౌస్ యొక్క రిఫ్లెక్షన్ అది. రెండవది, మీరు గతసారి యీ సమావేశాలను నడిపిన పద్ధతి. అందుకనే నేను మిమ్ములను హృదయపూర్వకముగా

అభినందిస్తున్నాను. అయితే మీరు యీనాడు కూర్చున్న ఆ అధికార పదవి అంత సులభమైనదేమీ కాదనికూడా నాకు తెలుసు. నేను ఆ విషయాన్ని మరొక సారి చెప్పవలసిన బాధ్యతకూడా వుంది. దేశం చాలా పెద్ద మార్పులకు లోనవుతున్నది యీ దినం. ఆ మార్పులయొక్క రిఫ్లెక్షన్ ఏదో ఒక రూపంలో మన శాసనసభలోకూడా అప్పుడప్పుడు ప్రతిబింబిస్తుందనే విషయం మీరు, మేము కూడా గుర్తించడం చాలా మంచిది. గత శాసనసభ ఒకరకమైన శాసనసభ. ఈనాటి దేశపరిస్థితులలో యిప్పుడున్న శాసనసభ గతందానికి భిన్నమైనది. దేశంలో వచ్చిన ఆర్థిక రాజకీయ సంక్షోభంయొక్క ఫలితం యీనాటి ఎన్నికలలో ప్రతిబింబించడం జరిగిందని మనకు తెలుసు. తద్వారా ఏర్పడబోయే క్లిష్టమైన రాజకీయ సమస్యలు అనేకం వుంటాయి. ప్రతిపక్షంలో వున్న మేము, అధికారంలో వున్న ప్రభుత్వం యివి రెండూ జాగ్రత్తగా వాటిని పరిశీలించి, అన్నివైపులనుండీ ఆలోచించి వాటిని చక్కదిద్దడానికి ప్రయత్నిస్తేనే యీ దేశానికి ఒక ప్రజాస్వామికమైన భవిష్యత్తు వుంటుంది. లేకపోతే వుండదనేది మనకు స్పష్టంగా అనుపిస్తున్న సత్యం. కనుకనే యీ దినం మనం శాసనసభను నడిపించే తీరు, ప్రజలయొక్క సమస్యలు యిక్కడ చర్చలలో, చర్యలలో ప్రతిబింబించేందుకు తీసుకునే శ్రద్ధనుబట్టి శాసనసభకు హుందాతనం ఏర్పడుతుందని, లేకపోతే ఏర్పడదని నేను భావిస్తున్నాను. శాసనసభ అనేది బహిర్ ప్రపంచంలోని పరిస్థితులను, చక్కగా చర్చించడానికి, అందుకు అనుగుణమైన చర్యలను రూపొందించడానికి ప్రయత్నించినప్పుడే అది సక్రమమైన, నిజమైన శాసనసభగా వుంటుంది. ప్రపంచంతో సంబంధం లేకుండా, పరిస్థితులకు అనుగుణంగా లేకుండా వుండే చర్చల తీరు మన శాసనసభకు హుందాతనాన్ని కల్పించదు కనుకనే నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు భారతదేశంలో వున్నటువంటి పరిస్థితులు ఇప్పుడప్పుడు మన శాసనసభలోకూడా రిఫ్లెక్ట్ కావడం జరుగుతుంది. ప్రతిపక్షాలు తాత్కాలికంగా బలహీనమైనాసరే దానికి తగిన పద్ధతిలో మనమిక్కడ వ్యవహరించాలి. ఆవిధంగా శాసనసభకు మనం హుందాతనాన్ని తీసుకురావడానికి ప్రయత్నించడం సక్రమమైన మార్గం అవుతుంది. ఆ పద్ధతిలో వెళ్లడానికి మీరు తప్పకుండా అవకాశాన్ని కల్పిస్తారని నేను ఆశిస్తున్నాను.

ఇక పోతే, దేశం మొత్తంమీద ప్రతిపక్షాలు బలపడి, నూతన ప్రభుత్వాలు ఏర్పడితే ఆంధ్రరాష్ట్రంలోమాత్రం తద్విరుద్ధమైన సంఘటన జరిగింది. ఆవిషయం మీ దృష్టిలోనూ వుంది, మా దృష్టిలోనూ వుంది. బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడుతూ ఒకమాట అన్నారు. 'ప్రతిపక్షాలకు మీరు ఎప్పుడూ కాస్త ఎక్కువ మొగ్గు చూపుతూ వుంటారు. కొంచెం మావైపుకూడా చూడండి' అన్నారు. నేను చెప్పదలచుకున్న విషయమే అది. ప్రతిపక్షాలకు కాస్త ఎక్కువ మొగ్గు చూపడం నిజానికి న్యాయమైనదే. ఎందుకంటే, ప్రతిపక్షాలు యిక్కడ సంఖ్యాబలాన్నిబట్టి చూస్తే తక్కువగానే అగుపడవచ్చుగాని, మరొక పద్ధతిలో చూస్తే మా బలమే పెద్దది. ఎక్కువమంది ఓటర్లను ప్రతిబింబిస్తున్నవారు ప్రతిపక్షంలో వున్నవారు. మైనారిటీ ఓటర్లను ప్రతిబింబిస్తున్నవారు, ప్రభుత్వంవైపున వున్నవారు. అందువలన ప్రతిపక్షాలకు ఎక్కువ టైము యివ్వడం న్యాయమే. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకు నేననుకుంటాను. బ్రహ్మానందరెడ్డిగారు

ఆ మాట అన్నారు. తమరు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే ప్రతి పక్షాలకు అప్పుడప్పుడు. కాస్త యెక్కువ ఛాన్సు యిస్తూ వుంటారు. బ్రహ్మానందరెడ్డిగారు తెలివిగలవారు కాబట్టి ఆ విషయాన్ని గమనించి తమతో ఆ విధంగా యిందాక చెప్పారు. మీకు అప్పుడప్పుడు నాలాంటి వారు కొంచెం తొందర కల్పించవచ్చు. కాని, అది ఒక్కొక్కప్పుడు ఇంటెన్షనల్‌గాను, అన్ ఇంటెన్షనల్ గాను కూడా ఉంటుంది. మీ పేషన్స్‌ను అప్పుడప్పుడు మేము టెస్టు చేయటం కూడా జరుగుతూ వుంటుంది. ఆ విధంగా వుంటేనే యిది హౌస్ అనిపించుకుంటుంది. లేకపోతే బాగుండదు. గత అయిదు సంవత్సరాల లోను యిటువంటి సందర్భాలలో తమరు చాలా పేషెన్స్‌తో సభా కార్యక్రమాలను నిర్వహించారు. రానున్న రోజులలో యిటువంటివి జరుగవని ఆశిద్దాము. జరిగినప్పటికి, యింతకుముందువలెనే మీరు పేషెన్స్‌చూపి కార్యక్రమాలను నిర్వహిస్తారని నేను ఆశిస్తున్నాను.

ఇంక మీకు ఒక్క విషయం మాత్రం మనవిజేసి ముగిస్తాను. అప్పుడప్పుడు నేను ఏదయినా కొద్దిగా అల్లరిలేవదీస్తే, ప్రభుత్వాన్ని నిలవేయుడానికి ప్రయత్నం చేస్తే, కొంచెం ఆ విషయంలో ఇనిషియేటివ్ తీసుకుంటే నాకు ముందుగా గుర్తు వచ్చేది, మీ ఆరోగ్యం సంగతి. మీరు మీ ఆరోగ్యమును చక్కగా కాపాడుకుంటారని, తద్వారా సభా కార్యక్రమాలను సక్రమంగా నడుపుతారని ఆశిస్తున్నాను. మనంచేయవలసిన పనులుచాలా ఉన్నాయి. నేనుయిప్పుడు వాటినిఏకరుపు పెట్టను. ఇంతకుముందు లచ్చన్నగారుచెప్పారు. ప్రశ్నలు పంపిన తరువాత సంవత్సరాల తరువాత అవిరావడం కాకుండా, పదిపదిహేనుఇరవై రోజులలోపలనే వాటికి సమాధానాలు వచ్చేటట్లుగా మీరు ప్రయత్నించాలి. అప్పుడే వాటికి కొంత వర్తకైనా మనం న్యాయం చేకూర్చినట్లు అవుతుంది. ఆ పద్ధతిని తప్పకుండా తమరు అమలుజరిపితీరాలి. మన శాసనసభ తద్వారా ప్రపంచంలో జరుగుతున్న, మనదేశంలోని ఇతరరాష్ట్రములలో జరుగుతున్న సమస్యలను సాకల్యంగా చర్చించడానికి అవకాశమేర్పడుతుంది. ఆ విధమైన అవకాశాన్ని తమరు తప్పకుండా కల్పిస్తారని ఆశిస్తున్నాను. ప్రశ్నల విషయంలో ప్రభుత్వం తప్పకుండా సహకరించాలి. ప్రతి దానికి రెండు మూడు ఏండ్లు తీసుకోవడం కాకుండా, ప్రశ్నపంపిన పదిరోజుల్లోనే సమాధానం చెప్పేందుకు కృషిచేయాలి. ఆ విధంగా ప్రభుత్వం కూడా సహకరిస్తుందని ఆశిస్తున్నాను. స్పీకర్‌గా రానున్న అయిదు సంవత్సరాలలోను మా సంపూర్ణ సహకారం అన్నివేళల తమకు వుంటుందనే హామీ నిస్తూ, మరొక్క విషయం సూచనప్రాయంగా తమకు మనవిజేస్తాను. కొంత మంది. సభ్యులు చెప్పారు—పార్టీకి రాజీనామా యివ్వడం ఉత్తమమని. మీరు ఆ విషయం జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని నేను కూడా ఆశిస్తున్నాను.

**Smt. J. Easwari Bai, (Yellareddy)** :– On behalf of myself and the Republican Party, I extend my hearty congratulations to you on your unanimous election.

You, Mr. Speaker, Sir, have earned the gratitude of the entire House during your tenure of office for the last five years. During those five years, you had not only protected the interests of

the Members of the House but were also more considerate to the Opposition. You also held a loft the high traditions of this August House; and, to this end, I, on behalf of my party, assure you, Sir, to co-operate in the deliberations of this House.

That your fair-mindedness and impartiality have endeared you to one and all as reflected in the speeches delivered and sentiments expressd on the last day of the last Assembly session. I wish you would rise to the occasion once again in the maintenance of dignity and honour of this August House.

श्री बदरीविशाल पित्ती (महराजगंज):—अध्यक्ष महोदय। सभ्यता शिष्टता और तहजीब के साम्राजवादी, सामन्तवादी और कांग्रेसवादी परंपराओं को तोडने में आप सहायक होंगे अैसी मुझे आशा है। मैं आपको बधाई देता हूं।

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—అధ్యక్షా, మిమ్ములను నా తరపున, నావలెనే ఇండిపెండెంట్స్‌గా ఎన్నికైన 69 మంది తరపున సాహసించి హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. నా అనుభవములో నాకు మీరు మూడవ స్పీకరు. మీ అధ్యక్షత క్రింద యీ శాసనసభా సమావేశంలో పాల్గొనే అవకాశం కలిగినందుకు నేను హృదయ పూర్వకంగా ఆనందిస్తున్నాను. శాసనసభలో రెండే రెండు దృక్పథాలు ప్రతిబింబిస్తున్నవి. ఇతర వ్యక్తిగతమైన భావాలు కాకుండా అధికారాన్ని చేబట్టినవారు, ఆ అధికారాన్ని సద్వినియోగం చేయడానికి కృషి చేసేవారు, అధికారం చేబట్టినవారు ఆ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా చూడడానికి కృషిచేసే వర్గం — ప్రతిపక్ష సభ్యులు, అందుచేత ఇది దేశంలో మంచిచెడ్డల మధ్య జరిగే సంఘర్షణ యొక్క ప్రతిబింబం అని చెప్పవలసివుంటుంది. మూడుకోట్ల ఆంధ్ర ప్రజలకు ప్రాతినిధ్యం వహించే శాసనసభ ఇది. ఈ శాసన సభకు అధ్యక్షులు మీరు. నేను గర్వించే కారణం ఏమంటే — గతములో మీరు ఇండిపెండెంటుగా యీ శాసనసభలో సభ్యులుగా కృషిచేశారు, మీరు 30-40 ఏండ్లుగా రాజకీయరంగంలో కృషిచేశారని తెలుసుకున్నాను. అంతేగాక, మీరు విజ్ఞానరంగంలో కూడ కృషిచేశారని తెలుసుకున్నాను. బయట క్షేము జరిపే పోరాటాలలో — మీరు యీ శాసనసభలో న్యాయం, ధర్మం పాటించడానికి మీరు నిర్వచించే సూత్రాలనుకూడ నేను తెలుసుకోవడం తటస్థించింది. ఈ సందర్భంలో మీతో అన్ని విషయాలలో ఏకీభవించినా, ఏకీభవించకపోయినా కూడ చర్చద్వారా, సంఘర్షణద్వారా న్యాయం, ధర్మం ప్రతిష్టాపన అవుతుంది. మహత్తరమైన అనుభవం కలిగిన మీరు రెండవ దఫా ఆంధ్ర ప్రజలకు ప్రాతినిధ్యం వహించే యీ శాసనసభకు అధ్యక్షులుగా వచ్చినందుకు మిమ్ములను అభినందిస్తు న్నాను. ఇక్కడ తమరు గమనించవలసిన విషయం నేను సాహసించి చెబుతున్నాను, పార్టీ నాయకులను, వ్యక్తులనుబట్టికాక, ఉద్దేశాలనుబట్టిగాక — చర్చద్వారా ప్రజానీకంయొక్క సమస్యలు ప్రతిబింబించడానికి అవకాశముండేటట్లుగా తమరు విచక్షణచూపి అవకాశమిస్తారని విశ్వసిస్తున్నాను. తమ చరిత్ర నేను గమనించిన మీదట తమరు చాల సమర్థులని నేను భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు యీ సభలో ఒక విషయం విన్నవించారు. నేను అందుకు సంతోషిస్తున్నాను. ప్రతిపక్షం

వుండడం మంచిది. ప్రతిపక్షాన్ని ప్రోత్సహించడం మంచిది అన్నట్లుగా వారు చెప్పినట్లుగా నేను అర్థం చేసుకుంటున్నాను. ప్రతిపక్షమే లేకపోతే యీ నాడు ప్రభుత్వపక్షం చాల క్షీణదశలో పడిపోతుంది. ప్రభుత్వపక్షాన్ని దిద్ది, ఆర్డరులో పెట్టి న్యాయాన్యాయాలను గురించి కష్టముతో, బాధతో చెప్పేశక్తి ఒక్క ప్రతిపక్షానికే వుంటుందని నేను విన్నవిస్తున్నాను. పేపర్లలో చూస్తున్నాము—ప్రతిపక్షాలలో కొంతమందిని తమ వైపు త్రిప్పుకోడానికి చేసే ప్రయత్నములు ముఖ్యమంత్రిగారు మానతారని నేను ఆశిస్తున్నాను. వారి సౌమ్యమైన ఉపన్యాసం నేను విన్నాను. దానినిబట్టి ప్రతిపక్షములోవున్న యీ 69 శాసనసభ్యుల జోలికి ఆయన పోకుండా వుంటారని నేను ఆశిస్తున్నాను. తమరు ఏ సభ్యునికైనా కూడ సమానమైన అవకాశం యివ్వాలని కోరుతున్నాను. నేను ఎప్పుడైనా పొరపాటు చేస్తే నన్ను దిద్దడానికి తమకు పూర్తి స్వేచ్ఛవుంది, నన్ను దిద్దాలని కోరుతున్నాను. నాగిరెడ్డిగారు అప్పుడప్పుడు మేము తమకు బాధ కలిగిస్తుంటాము అని చెప్పారు. ఆ బాధకలిగించేవారిలో నేను కూడ ఒకడిని అవుతాను. తమరు సమానమైన అవకాశాలు కల్పించి, పొరపాట్లువుంటే సరిదిద్దాలని కోరుతున్నాను.

వ్యవసాయశాఖా మంత్రి (శ్రీ పి. తిమ్మారెడ్డి) :—అధ్యక్షా; నూతనంగా ఏర్పడిన యీ శాసనసభకు వచ్చే 5 సంవత్సరాలకు తమరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు అన్ని పక్షాలతోపాటు కాంగ్రెసు పక్షం తరపునకూడ తమకు అభినందనలు అంద జేయుచున్నాను. ఈ దినం మీరు అధ్యక్షులు. 40 సంవత్సరాలుగా దేశంలో అగ్రశ్రేణికి చెందిన రాష్ట్ర నాయకులు, దేశభక్తులు, పదవులు వచ్చిన తరువాత—అర్హతలు వున్నా లేకపోయినా రావడానికి కూడ అవకాశం వుంటుంది అధికారంలో లేని రోజుల్లోకూడ—తమరు యీనాడు ఏవిధంగా ఏకగ్రీవంగా అందరి మన్ననలను పొందుతున్నారో ఆ విధంగానే దేశంలో 40 ఏండ్లనుంచి తాము ప్రజా నాయకుడుగా ఇటువంటి మన్ననలనే పొందారు. ఆవిషయం సభలో అందరికీ తెలియజేయవలసిన బాధ్యత నాపైవుంది. మిత్రులు చెప్పినట్లు మొన్ననే ఎన్నికలు దేశంలో అనేకమైన ఆలోచనలకు అవకాశమిచ్చింది. నిన్న మొన్నటి వరకు దేశంలో కాంగ్రెసుకు ఎదురులేదని, కాంగెసు పరిపాలన ఒక విధంగా వున్నదని అపొజిషను పేరుతో కూర్చున్నపార్టీల నాయకులు, సభ్యులు అనేక విమర్శలు చేసేవారు. నిర్వహించేవారికే తెలుస్తుంది బాధ్యతలో వుండే బరువు. ఈ నాడు దేశంలో కొన్ని ఇతరపార్టీలకు కూడ అధికారం నిర్వహించే అవకాశం దొరికింది. ఇక్కడ అధికారం నిర్వహిస్తున్న కాంగ్రెసుకు సంబంధించిన వారు కొన్నిచోట్ల అపోజిషనులో కూడ కూర్చుని వున్నారు. అధికారం నిర్వహించడంలోవుండే బరువు బాధ్యతలు కాంగ్రెసుపార్టీతోపాటు ఇతర పార్టీలు కూడ రుచి చూస్తాయని మనవి చేస్తున్నాను. అపోజిషన్‌వారు ఏదో ప్రభుత్వాన్ని సరిదిద్దడానికి ప్రజలు తమ్ము ఎన్నుకుని పంపినట్లు అంటున్నారు. ఇటు ప్రభుత్వ పక్షంలో కూర్చుని ఉండేవారిలోకూడా చాలామంది అపోజిషన్‌కు తీసిపోయేవారుకాదు. ప్రభుత్వం న్యాయంగా చేయవలసినది ఏదైనా ఉంటే అపోజిషన్‌కు తీసిపోకుండా చెప్పడానికి సంసిద్ధంగా తప్పనిసరి మనవిచేస్తున్నాను. గడచిన కాలంలో ఏదో అపోజిషన్‌వారికే వేళాకోళం ఉండినందువల్ల ప్రభుత్వంలో ఏవైనా లోపాలుంటే—అవి మంత్రుల

లోపాలుకావు; అధికారులు నిర్వహించే machinery లో అనేకమైన లోపాలుండ వచ్చును; తాత్సారం ఉండవచ్చును—అటువంటి అవకాశం దొరికినప్పుడు కాంగ్రెసు సభ్యులుకూడా అపోజిషన్‌కు తీసిపోకుండానే నడుచుకున్నారు. రాబోయే కాలంలో అపోజిషన్‌కంటె కూడా హెచ్చుగా ప్రభుత్వంలో ఉండే లోపాలు, చేయవలసింది ఏమైనావుంచే సాహసంగా చెప్పే మనుష్యులు ఈసారి చాలామంది సభ్యులు వచ్చారని తమకు మనవిచేస్తున్నాను. నేను అప్పుడప్పుడు మనవిచేసుకుంటూనే వున్నాను. అపోజిషన్‌వారు వచ్చి చెప్పవలసిన పని ఏమి ఉన్నది ? మాఅంతట మేమే చెప్పుకోడానికి మాలోనే చాలా మంది ఉన్నారని మనవిచేస్తున్నాను. నాగిరెడ్డిగారు మనవిచేస్తూ వోటింగ్ సంఖ్య చెప్పారు, అందులో ఒక చిన్న విషయం. చెప్పలేని విషయం; చెప్పుకోలేని విషయంకూడా ఇప్పుడు అపోజిషన్ వోట్లు అనుకునేవాటిలో చాలావోట్లు మా లెక్కకే జమ రావలసి వుందని తమకు మనవిచేస్తున్నాను. ఆ వోట్లు ఏవో, ఎంతో నాగిరెడ్డి గారికి కూడా తెలుసు. ఆ సంఖ్యను మాకు జమవేస్తే మాదే మెజార్టీ అని అధ్యక్షులవారికి మనవిచేస్తున్నాను. ఈ కారణాలవల్ల మాకు ఎక్కువ అవకాశాలు రావలసి ఉన్నవని మనవిచేస్తున్నాను. మిమ్మల్ని గురించి ప్రశంస చేయడానికి చాలాకాలం తీసుకుంటుంది. ముఖ్యమంత్రిగారు మిగతా పార్టీ నాయకులు తమ ప్రశంసను అందజేసారు. ఆ ప్రశంసతో కాంగ్రెసు సభ్యులమైన మేము కూడా ప్రత్యేకంగా ఏకీభవిస్తూ తమకు మరొకసారి శుభాకాంక్షలు అందజేస్తూ రాబోయే కాలంలో భగవంతుడు తమకు మంచి ఆరోగ్యం ఇచ్చి సభను జయ ప్రదంగా నిర్వహించేట్లు చేస్తారని ఆశిస్తున్నాను. రాష్ట్రంలో అన్ని రాష్ట్రాల లోను స్పీకరు ఎన్నికకు తగాదాలు పడే కాలంలో అన్ని పార్టీలుచేరి తమరిని ఏకగ్రీవంగా ఎన్నుకుని గర్వపడే పద్ధతిలో మేము ఇక్కడ నడచుకున్నాము. రాబోయే కాలంలోకూడా సభ్యులమందరము దేశమంతటా గర్వపడే విధంగా నడుచుకుని సభాధ్యక్ష పదవికి గౌరవం మిన్న అయేట్లు సహకరిస్తామని అందుకు దేవుడు సహాయ పడతాడని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri A. Madhava Rao (Nellore) :— Mr. Speaker, Sir, On behalf of the Jan Sangh, I extend my cordial and sincere congratulations to you. You have been elected unanimously to the Speaker's office which is the highest post. Your seat is having the emblem of Dharma Chakra above it and this itself indicates as to what is expected of the Speaker and what the incarnation of the Speaker ought to be. You have had experience of this high office for the past five years and you have exhibited 'Dharma'. I hope you will extend the same exhibition of 'Dharma' in future also.

'Dharma' means and includes the incarnation of Godliness in the Speakership itself. It means, equity, justice and good conscience. So long as these three attributes are exhibited in the discharge of the duties of the office of Speaker, it automatically follows that it is an incarnation of Godliness and Godlihood. Therefore, my respectful and sincere appeal to you, Sir, is that you may follow these three principles, so that you would be following 'Dharma'. So far as Jansangh is concerned, it is based on the bedrock of 'Dharma', and 'Dharma' alone is the thing that is wanted now-a-days in the Country.

I need not state these things to you, Sir, for you have been the Speaker of this August House for the past five years. Of course, I had no opportunity of being present in the House previously, but I had the opportunity of knowing, through the papers, how you conducted the proceedings of the House as Speaker. You exhibited great talent in upholding the dignity of the House and parliamentary traditions which we borrowed from England. Every member should have that consciousness of the Parliamentary system and tradition which should be followed according to the British Parliamentary practice. So long as it has not been followed, automatically it follows that there is a break-down of parliamentary system. Parliamentary system means that every member and every constituent part of the Assembly should always feel conscious of parliamentary tradition and parliamentary outlook and consciousness of parliamentary nature. Then only there will be success for democracy. In fact, that is what is wanted also.

So far as the Congress party is concerned, it is the ruling party. It may have an advantageous position. But, as Opposition members, we expect at your dexterous hand, full opportunity to express ourselves freely in the House. You, as a Lawyer, know what law is and what difficulties there are for the Opposition parties. In these circumstances, we request you to extend your hand in our favour, so that we may be in a position to express ourselves freely, as a result of our paternal affection, and gain confidence that justice is being meted out to us. If this is done, naturally parliamentary democracy will have its effect.

Once again I extend my sincere congratulations to you, Sir. I assure you that we shall extend our full co-operation in the deliberations of the House, and we shall also extend our co-operation to the Government so long as it is in accordance with the principles of democracy, natural justice, equity and good conscience and so long as it is for the good of the public.

Sri S. Jagannadham (Narasannapeta) :—On behalf of myself and also on behalf of the Swatantra party, I deem it a privilege to extend my heart-felt congratulations on your unanimous election to the high office of the Speaker of the Assembly. The hon. Chief Minister and other members of the House have expressed sentiments and feelings appropriate to the occasion and I fully associate myself with all those sentiments and feelings.

Being an established lawyer with considerable experience and ability, you held this office previously with high dignity, sincerity and impartiality, and your unanimous re-election, I think, is a tribute to all those qualities.

You are the guardian of all rights and privileges in this House. I submit, Sir, so many young members have made entry into this Assembly. Out of excitements or due to any other cause, these young members may use unparliamentary language in the Assembly. I request that you may treat all the young members who have entered this Assembly as your own children and you have to guide and advise them properly so that they may have an opportunity to express their view-points.

It may not be out-of-place to say that there were severla occ-a sions previously when you used to allot 15 minutes to the speakers on the first day, ten minutes to those who spoke on the second day, and lastly when it came to the third day or the fourth day, you reduced the time to five minutes which might not even be sufficient for members to rise and speak. I hope you will give equal opportunity to all those members who want to ventilate their grievances and express their feelings in the House.

Once again, I congratulate you and I hope you will certainly give equal opportunities to all those members who have been elected by the Electorate to justify the legal right that has been imposed on them by the electorate.

Lastly, Sir, as the proverb goes, the Judge should not only be above suspicion, but it should also appear that he is above suspicion. So also, Sir, the Speaker is not only to be above party politics, but it should also appear that he is above politics.

Thank you.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం) :— అధ్యక్షా, ఈ దినం తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆంధ్ర దేశంయొక్క చరిత్రలో ఒక గొప్ప సంఘటన అని మనవిచేస్తున్నాను. ఆ విధముగా జరిగినందుకు నేను బ్రహ్మానందపడుతున్నాను. ఎందుకంటే 15 సంవత్సరాలనుంచి తమ జీవిత చరిత్ర నాకు తెలుసును. ఈదినం మన శాసన సభలో యిదివరకు లేనటువంటి క్రొత్త పార్టీలు ఒకటో రెండో వున్నాయి అధ్యక్షా. రిపబ్లికను పార్టీవారు యిద్దరు వచ్చారు. జనసంఘం ముగ్గురు వచ్చారు. ఈ పార్టీవారు క్రొత్తగా వచ్చారు తమ దయవల్ల. తమరు ఏకగ్రీవంగా ఎన్నికకావడం చరిత్రాత్మక సంఘటనగా యెందుకు భావిస్తున్నానంటే భక్త ప్రహ్లాదుడు తన తండ్రికి సాక్షాత్తు శ్రీ మహా విష్ణుమూర్తి యొక్క నిజస్వరూపమును చూపించినట్లు ఆంధ్రదేశ ప్రజానీకం ఎన్నుకున్న 287 మంది శాసనసభ్యులు అన్ని పార్టీలలో ఉన్నటువంటివారు తమరిని ఏకగ్రీవంగా ఎన్నుకొనడంద్వారా ఒక ఆదర్శమును భారతదేశం అంతటికి చూపించారు. తమరిని కాంగ్రెసు బెంచిద్వారా కుర్చీలో కూర్చొనబెట్టారు కనుక సభవారందరికి వినయపూర్వకమైన ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. తమయొక్క ప్రజ్ఞ యావత్ప్రపంచానికి తెలుసును. తమయొక్క ఘనత, పెద్దరికం దేవుడులాంటి యీ మహాసభలో మీరు తీసుకున్నటువంటి కార్యక్రమాలన్ని సభ్యులందరి హృదయములలో దూరింది మమ్ములందరిని శిష్యులుగాచేసి దేశ సౌభాగ్యానికి తోడ్పడడానికి మీ ద్వారా ప్రజల సేవ చేయించారు. అందుకే తమకు ఘనత వచ్చిందని మనవిచేస్తున్నాను. తమకు యీ ఘనత రావడం అంటే ఒక చరిత్ర కాంగ్రెసు పార్టీ సృష్టించిందని నేను భావిస్తున్నాను. గౌరవసభ్యులు అపోజిషను పెద్ద లీడరు శ్రీ గౌతు లచ్చన్నగారు, మరొక పెద్ద లీడరు నాగిరెడ్డిగారు, గౌరవ సభ్యులు శ్రీ సి. వి. కె. రావుగారు—వారు 5 సంవత్సరాలు రెస్టు తీసుకొని ఇప్పుడు వచ్చారు—వారందరూ చెప్పారు మా పార్టీవారు బలహీనులమని యేమీ మాట్లాడలేమని చెప్పారు. దానికి మా కాంగ్రెసు పెద్దలు యిప్పుడు మంత్రి అయిపోయివారనుకోండి, శ్రీ తిమ్మారెడ్డిగారు

చెప్పారు. మా పార్టీ తరపునుంచి మీరు ఆ సింహాసనాన్ని అలంకరించినందుకు సహకరించిన అన్ని పార్టీలవారికి మా పార్టీతరపున ప్రజానీకం తరపున హృదయ పూర్వకమైన ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. ఈ సభా కార్యక్రమాలను నిర్వహించడంలో తమకు ఉన్న ఘనత, గొప్ప చరిత్రాత్మకమైనది. తమ హయాంలో నూటికి నూరుపాళ్ళు న్యాయం కలుగుచేస్తారని అందరూ అనుకుంటున్నారు, కాని మీరు నూరు కంటె హెచ్చుగానె న్యాయం చేస్తారని నేను అనుకుంటున్నాను. తమరు మంత్రులపక్షంగా ఉండకుండా సభ్యుల పక్షమే ఉంటూ న్యాయం కలుగచేయండి. మా ప్రియతమ నాయకులు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంలో నూటికి నూరుపాళ్లు ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందనడానికి రుజువు తమరే, అధ్యక్షా, తెలుగుభాషలోనే మాట్లాడాలని, తెలుగులో కార్యక్రమాలు జరగాలని సంవత్సరం క్రిందటే తమద్వారా యిక్కడ శాంక్షను చేశారు. తెలుగు విషయంలో పెద్దలు మీరు ముఖ్యంగా మాకందరికి చెప్పాలి. మీరు తెలుగు మాట్లాడితే మంత్రులందరూ మాట్లాడతారని నా మనవి. తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగడానికి మీ హయాంలోనే యేర్పాట్లుజరగాలని కోరుతున్నాను. తమకు బాగా యింగ్లీషు తెలుసును. ఇంగ్లీషు భాషలో బాగా వ్యవహారం నడిపిస్తారు. అది మరిచి పోకుండా వీలయినంతవరకు పెద్దబాలశిక్షను తమటేబులుమీద, మా అందరి టేబులుమీద ఉంచండి. తెలుగు భాషకోసం గట్టికృషి చేయండి. నేను కాంగ్రెసు అభ్యర్థిగా చాలా దెబ్బలు తిని 175 ఓట్లతో వచ్చాను. అధ్యక్షా. అపోజిషను లీడరు గారికి యిచ్చే అవకాశం నాకు కూడా యివ్వాలని కోరుతున్నాను. నేను అందరికంటె సీనియరు మెంబరును, మదరాసునుంచి వస్తున్నాను, నాలుగవదఫా వచ్చాను. నాకు కూడా మాట్లాడడానికి యెక్కువ అవకాశాలు యిప్పించాలని మనవిచేస్తూ తమకు భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రసాదించుగాక అని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ప్రతాపరుద్రరాజు (నాగుర్) :— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చివరన ఉన్న శ్రీకాకుళం జిల్లానుంచి నేను వచ్చాను. మా జిల్లా కష్టసుఖాలను చెప్పుకొనడానికి నన్ను ప్రజలు పంపించారు. ఇంతవరకు మా జిల్లా ప్రజల కష్టసుఖాలను చెప్పుకొనడానికి తగినంత అవకాశం లభించ లేదు. నేను వచ్చాను కనుక సమయానుకూలంగా మనవి చేసుకుంటూను, అందుకు తగిన అవకాశం నాకు యిప్పించవలెనని ప్రార్థిస్తున్నాను. తమరు యేకగ్రీవంగా యెన్నికయినందుకు అభినందిస్తూ, తమకు భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రసాదించుగాక అని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ యం. ఆర్. అప్పారావు (నూజివీడు) :— అధ్యక్షా, నేను 1950 వ సంవత్సరం నుండి వరుసగా మెంబర్ గా వుంటూవున్నాను. ఇంకా ఎవరెవరున్నారో నాకు తెలియదు కాని గున్నయ్యగారికి, నాకూ పోటీ వచ్చేటట్లుగా వుంది. మీరు ఈసారి స్పీకరుగా కాక మినిష్టరుగా వుంటారేమోనని భయ పడ్డాము; కాని తమరు ఏకగ్రీవంగా స్పీకరుగా ఎన్నిక అయినందుకు చాలా సంతోషంగా వుంది. ఇతర రాష్ట్రాలలోనూ, పార్లమెంటులోనూ కార్య

క్రమాలు జయప్రదంగా జరుగుతున్నాయి. వాటికంటె ఎక్కువ జయప్రదంగా మనం జరిపామని అనుకోకపోయినా మొత్తానికి ఇక్కడ తమరు ఎంతో సమర్థవంతంగా, జయప్రదంగా నడపటమే గాక మంత్రుల నుండి సరైన సమాచారాలు తెప్పించి సభకు సమర్పింపచేయటానికి కూడా తమరు ఎంతగానో కృషి చేశారు. మీరు ఈ పదవిలో ఎక్కువ అనుభవం సంపాదించారు. తమరు ఎంతో సమర్థవంతంగా ఈ అయిదు సంవత్సరాలు ఈ సభను జయప్రదంగా నడుపుతారని ఆశిస్తూ అందుకు భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పల నాయుడు (పర్వాడ) :— అధ్యక్షా, ఈనాడు మీరు శాసనసభా స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావటం శాసన సభ్యులకే గాక యావదాంధ్ర ప్రజలకు సంతోషకరమైన విషయమని నేను భావిస్తున్నాను. గత అయిదు సంవత్సరాలు తమరు అధ్యక్షస్థానంలో వుంటూ ఎంతో సమర్థవంతంగా కార్యక్రమాలను నిర్వహించారు. తమ ఆశీర్వాదంవల్ల నేనూ ఇక్కడ సభ్యునిగా వుండటం జరిగింది. రాబోయే అయిదు సంవత్సరాలు కూడా తమరు ఈ సభను ఎంతో సామర్థ్యవంతంగా, దీక్షగా నడుపుతారనే విశ్వాసం సభ్యులకందరకూ వుంది. అందుకు అవసరమైన సర్వశక్తులు భగవంతుడు తమకు ప్రసాదించుగాక అని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య. (చీరాల) :—అధ్యక్షా! తమరు ఈ సభకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా అయినందుకు తమను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తమరు ఉత్తమ ప్రజానాయకులు, సుప్రసిద్ధ న్యాయవాదులు. న్యాయాన్ని నిలబెట్టటంలో తమకు తమరే సాటి అని చెప్పటంలో అతిశయోక్తి లేదు. తమరు గత అయిదు సంవత్సరాలుగా ఈ సభకు అధ్యక్షులుగా వున్నారు. అధ్యక్షులుగా వుంటూ తమరు ఏ విధంగా ధర్మంగా నిర్వహించింది ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులు చాలా స్పష్టంగా చెప్పారు. అయితే ఈ సభలో లేని నా వంటివారు పత్రికల ద్వారా అన్ని విషయాలూ తెలుసుకొంటూనే వున్నాము. ఏ సమస్య చర్చకు వచ్చినా తమరు చర్చనంతా సావధానంగా విని ఇది ప్రభుత్వ పక్షమా ప్రతిపక్షమా అనే విచక్షణ లేకుండా న్యాయాన్ని నిలబెట్టటానికి తాము ఎంత శ్రద్ధ తీసుకొన్నది పత్రికల మూలంగా మేము తెలుసుకొంటూనే వున్నాము. మీరు ఈ సభాపతి పదవికి ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెట్టారు. అందుచేతనే ప్రభుత్వ పక్ష అభ్యర్థిగా తమను ఏర్పాటు చేసినా ప్రతిపక్షం వారెవరూ తమకు పోటీ పెట్టకుండా ఏకగ్రీవంగా తమను ఎన్నుకొనే పరిస్థితిని కల్పించటం తమ గౌరవానికి నిదర్శనమని మనవి చేస్తున్నాను. గత అయిదు సంవత్సరాలలోని పరిస్థితులు వేరు, ఇప్పటి పరిస్థితులు వేరు. గత అయిదు సంవత్సరాలలో దేశం మొత్తం మీద ఒకే పార్టీ పెత్తనం వహించింది. కాని ఇప్పుడు అక్కడక్కడ కొన్ని రాష్ట్రాల్లో ఇతర పార్టీలు పెత్తనంలోకి వచ్చాయి. వాటి ప్రభావం తప్పనిసరిగా ఈ శాసన సభ మీద కూడ వుంటుందని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. ప్రభుత్వాన్ని సక్రమ మార్గంలో నడిపించే హక్కు ప్రతిపక్షమే గుత్తకు తీసుకోవలసిన అవసరం లేదని

అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వ పక్షమే లోపాలను సవరించుకొని సరైన మార్గంలో ప్రభుత్వాన్ని నడిపించగలదని కాంగ్రెసు అధినేత, మంత్రులు అయిన తిమ్మారెడ్డిగారు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నాగిరెడ్డిగారు సంఖ్యాబలం తక్కువ అయినప్పటికీ ఓట్లు బట్టి అయినా ప్రతిపక్షంవారికి హెచ్చు అవకాశం ఇవ్వాలని చెప్పారు ప్రభుత్వ పక్ష సభ్యులకైనా, ప్రతిపక్ష సభ్యులకైనా బాధ్యత ఒకటిగానే వుంటుంది అందువల్ల ప్రతిపక్షమా ప్రభుత్వపక్షమా అని చూడకుండా అందరకు సమాన అవకాశాలే వుండాలి అసలు ఓడిపోయిన వారు ఓడిపోగా గెలిచినవారిలో హెచ్చు వోట్ల లెక్క చూసినా కాంగ్రెసువారికే అదనమైన అవకాశం ఇవ్వవలసి వుంటుందేమో కూడా ఈ సభను సరైన సాంప్రదాయంతో, సామరస్యంతో నడపటానికి భగవంతుడు తమకు సంపూర్ణాయురారోగ్యములు ఇవ్వాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri M B Raja Rao (Madakasira) —Sir, I congratulate you heartily on behalf of myself and some of the Independent Members of this Assembly I have known you and was formerly associated with you for over 30 years when you were in charge of district administration, when you were a distinguished advocate and later I had the opportunity to watch you from Visitors Gallery exercising your judgement and impartially We, the Independent Members, Sir, most of us are new to this Assembly and parliamentary practice Therefore, we require your special care and attention Not only that, Sir We perhaps represent truly the will of the people We have been elected by the people independently without the influence of any party or slogan So we can claim that we really represent the people's will So we request you, Sir, to give us special opportunity to represent the people's voice in this Assembly so that we being new may learn to speak here freely and whenever we commit any mistake in observing parliamentary procedure, decorum, etiquette or dignity, I request you, Sir, to stop us immediately and train us how to speak here in a parliamentary language

Thank you, Sir

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) — అధ్యక్షా! తమరు ఏకగ్రీవంగా సభాధ్యక్షులుగా ఎన్నిక కావడం ముదావహము, తమ సభాధ్యక్షతన న్యాయ నిర్వహణ ఆంధ్రప్రజానీకానికి గర్వకారణంగా భావిస్తున్నాము. మాకు ఒక కోరిక వున్నది. నావంటి కొత్తగా ఎన్నిక అయినటువంటి సభ్యులకు ఈ సభలో ఎక్కువగా మాట్లాడడానికి అవకాశం ఇప్పించవలసిందిగా కోరుతూ, తమకు భగవంతుడు ఆయురారోగ్యములు ప్రసాదించుగాక యని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నర్సపట్నం):— అధ్యక్షా! తమరిని అభినందించడానికి అనేక విధాలుగా అనేకమంది ఎక్కువ వాక్యాలు ఉపయోగించారు. తిరిగి ఆ వాక్యాలను ఉపయోగించడానికి అవకాశం లేదు. కాని మాటలు కూడా నాకు రాకుండా ఉన్నాయి. అయితే 1953 సంవత్సరంలో కర్నూలు రాజధానిలో మన ఆంధ్రరాష్ట్రం ప్రారంభించిన దగ్గర నుంచి తమ సంగతి నాకు పూర్తిగా తెలుసును క్రిందటి

పోటీ లేకుండా ఈసారి కూడా తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మన ఆంధ్ర అసెంబ్లీకి గౌరవప్రదమని మనవి చేస్తున్నాను ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేయాలి. ఇంతకుముందు అపోజిషన్ పార్టీవారు మాట్లాడుతూ తమరు కాంగ్రెసుపార్టీకి రాజీనామా చేయాలని కోరారు. కాని క్రిందటిసారి తమరు కాంగ్రెస్ పార్టీ మెంబరుగానే ఉండి హుందాతనంతో 5 సంవత్సరములు ఈ సభా కార్యక్రమము నిర్వర్తించి కీర్తి సంపాదించినారు అందుచేత తమరు ఇపుడుకూడా కాంగ్రెసుపార్టీకి రాజీనామా ఇవ్వవలసిన అవసరం లేకుండానే హుందాతనంగా ఈ సభా కార్యక్రమాన్ని నడిపించగలరు అనేది ఇదివరకే రుజువు అయినది. కనుక తమరు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ఇవ్వనవసరం లేదు అని నేను భావిస్తున్నాను ఇది తమరు ఆలోచించాలని నేను కోరుతున్నాను. తమకు భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యములు సమకూర్చాలని ప్రార్థిస్తూ, తమరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు తమరిని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె రామచంద్రారెడ్డి (వల్లమడ):— అధ్యక్షా! ఈ సభకు మొదటిసారిగా ప్రవేశము గాంచిన అనేకమంది యువక సభ్యుల తరఫున, నా తరఫున మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మీకు హృదయపూర్వకముగా శుభాభినందలు తెలియచేస్తున్నాను. ఈ సభలో ప్రతిపక్షాల సభ్యులైతే నేమి, అధికార పక్ష సభ్యులైతే నేమి, అందరు కూడా తమరిని గురించి ప్రసంగించిన ప్రశంసా వాక్యాలు, తమలోని త్యాగనిరతి, ధర్మదీక్ష, నిష్పక్షపాత వైఖరి మమ్ములను అందరిని ముగ్ధులు గావించినది ఈ సభలో అనేకమంది విద్యార్థులు చాలా ఉత్సాహముతో ఉన్నటువంటి యువకులుగా ఉన్నవారు చాలామంది ఈ సభలో ప్రథమంగా ప్రవేశించినారు. ఆ ఉత్సాహపూరితమైన యువకులకు తమరు ఈ సభలో తగిన అవకాశం ఇచ్చి, వారిని సక్రమమైన శాసన సభ్యులుగా తీర్చిదిద్ది వారికి తగిన ఉత్సాహము ఇచ్చి వారిని encourage చేయాలని కోరుతున్నాను గత 5 సంవత్సరాలుగా మీరు సభా కార్యనిర్వహణలో చూపిన శ్రద్ధ, న్యాయ పరిపాలన, నిష్పక్షపాతవైఖరి ఏ విధంగా ఉన్నదో, అదే విధంగానే ఈ రాబోయే 5 సంవత్సరాలు కూడా ఈ సభా కార్యక్రమాన్ని నడిపించడానికిగాను తగిన దృఢదీక్షను భగవంతుడు మీకు ఇవ్వవలెనని మనస్ఫూర్తిగా కోరుతూ మరొకసారి నా శుభాభినందనలు మీకు అందచేస్తున్నాను.

శ్రీ ముదిలికాలు పరాంకుశం (ఉయుకూరు):— అధ్యక్షా, తమ ఎన్నిక ఏకగ్రీవంగా ఈ దినం అయినందుకు స్వతంత్ర సభ్యుడుగా నేనూ, ఈ విధంగానే స్వతంత్ర సభ్యులుగా ఎన్నిక అయినటువంటి సభ్యుల తరఫునను నేను తమకు మా అభివందనలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా ప్రభుత్వ పక్షము అయితే నేమి, సభలో ఉన్న ప్రతి పక్షాలవారు అయితే నేమి, వారు ఈ సభలో ప్రసంగించే విషయములో, వారికి కావలసినటువంటి కాలము గురించి అవకాశం గురించి మనవి చేస్తూ, ఆ సందర్భంలో వారి వోట్ల సంఖ్య చూడాలని కొందరు సభ్యుల సంఖ్య చూడాలని కొందరూ, తరువాత నేను పాత సభ్యుడను, మూడు పార్లుగా శాసన సభ్యుడుగా ఉన్నాను, కాబట్టి కాలము కేటాయించడంలో నన్ను ప్రత్యేకంగా చూడాలని కొందరు తమకు తెలియచేయడమువేది మూలాంత నూతనంగా వచ్చి

నటువంటి సభ్యులకు చాలా ఆశ్చర్యంగా కనుపించింది. తమకు నిష్పక్షపాతంగా శాసన బద్ధంగా, న్యాయంగా ఈ సభా వ్యవహారాలను నడపడంలో, పార్టీ రాజకీయాలకు అతీతంగా ఉండి, పార్టీ బలానికి అతీతంగా ఉండి, పాత సభ్యులు కొత్త సభ్యులు అనేది దృష్టిలో పెట్టుకొని కాలాన్ని కేటాయించడం అనేది కాకుండా, కొత్త వాళ్లకు ప్రత్యేకమైనటువంటి అవకాశాన్ని కల్పించి, ప్రతి సభ్యునికి తగిన అవకాశం కల్పించి, ఈ సభ సాంప్రదాయాన్ని ఇనుమడింపచేయాలని, ప్రతి సభ్యుడు సమర్థతో వ్యవహరించడానికి తగిన సలహాలు ఎల్లప్పుడు ఇప్పించవలెనని నా తరపున, నా వలెనె ఎన్నిక అయినటువంటి independent శాసన సభ్యుల తరపున మీకు నా వినయ పూర్వక విజ్ఞప్తిని సమర్పిస్తున్నాను.

శ్రీ ఎన్. రాములు (చలకుర్తి) :— ఈ శాసన సభకు మీరు అధ్యక్షులుగా ఎన్నిక కావడం మీ యొక్క గౌరవాన్ని ఎంతో పెంపొందించిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. గత అయిదేళ్లలో మీరు అధ్యక్షులుగా వ్యవహరించిన తీరు ప్రజానీకం ఎంతో ప్రశంసించింది నేడు తమరు నిజంగా ఇక్కడ ఉండే ఈ ప్రభుత్వ పక్షానికి, ప్రతి పక్షాలకు మాత్రమే అధ్యక్షులు కాకుండా యావదాంధ్ర దేశానికి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారాలు మీరు ఎంతో నిష్పక్షపాతంగా గత అయిదు ఏళ్లు వ్యవహరించినందుకు ప్రజానీకము మీయొక్క కార్యదక్షతను గుర్తించారు. ఈయొక్క కాంగ్రెసు పార్టీని, ప్రభుత్వ యంత్రాగాన్ని ఒక అదుపులో పెట్టడానికి మీరు తీసుకొన్న చర్యలు గుర్తించి ప్రజానీకం కూడా వారిని ఒక అదుపులో పెట్టే పద్ధతిలో ప్రతిపక్షానికి కూడా కొంత బలము చేకూర్చారు అనేది యథార్థము. మిత్రులు పి. గున్నయ్యగారు మిమ్ములను ప్రహ్లాదునితో పోల్చారు. అది నిజంగా సరిపోతుంది. దానిని నేను కూడ సమర్థిస్తున్నాను. ఎందుచేతనంటే మీరు కూడ కాంగ్రెసు సభ్యుడుగా ఎన్నుకోబడి ఈనాడు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు హిరణ్యకశిపుని కుమారుడు ప్రహ్లాదుడు హిరణ్యకశిపుడు హరినామద్వేషి. హరినామము ఉచ్ఛరించే వారికి అవకాశం లేని విధంగా పరిపాలన సాగిస్తూ ఉండే రోజులలో ప్రహ్లాదుడు అనే భక్తుడు ఉద్భవించి హిరణ్యకశిపుణ్ణి హరిభక్తునిగా చేయాలని ప్రయత్నము చేశాడు. అదే విధంగా మీరు కాంగ్రెసు పార్టీనుంచి ఎన్నిక అయి శాసనసభ అధ్యక్షులుగా కూర్చుని, ప్రజానీకాన్ని ఏ మాత్రం లక్ష్య పెట్టకుండా పరిపాలన సాగిస్తూ ఉండే హిరణ్యాక్షుడనే కాంగ్రెసు ప్రభుత్వాన్ని అదుపు ఆజ్ఞాలలో పెట్టి ప్రజాభిమానంగా పరిపాలన సాగించేటట్లు చేయడానికి మీరు ఏ మాత్రం వెనుదీయరని మాకు నమ్మకం ఉన్నది. అంతే కాకుండా ప్రహ్లాదుని అంతమొందించడానికి ఆనాడు హిరణ్యకశిపుడు ప్రయత్నించినా ప్రహ్లాదుడు ఏ విధంగా వెనుదీయలేదో అదే విధంగా మీరుకూడా కాంగ్రెసు పక్షాన ఎన్నికై శాసనసభా అధ్యక్షులుగా ఉండినప్పటికీ మిమ్మల్ని ఆ పదవి నుండి తీయడానికి కాంగ్రెసు పక్షం ప్రయత్నం చేసినా మీరు నిష్పాక్షిక వైఖరితో వ్యవహరిస్తారు అనే దానికి నాకు ఎటువంటి సందేహంలేదు. మీరు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు మా స్వతంత్ర పార్టీ తరపున ప్రతిపక్షాల తరపున హృదయపూర్వక అభినందనలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) :— అధ్యక్షా, తమరు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు రెండవ దఫా సభాపతిగా ఎన్నిక కావడం ముదావహం, గర్వకారణం కూడ. గత అయిదు సంవత్సరములలో తమరు వ్యవహరించిన తీరు తెన్ను ఈ శాసన సభకు decorum ను dignity ని తెచ్చిపెట్టాయి అనే విషయం నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మన శాసనసభలో పరిచయం ఉన్న ప్రతి ఒక్కరికి అది తేట తెల్లము. నేను ప్రత్యేకంగా చెప్పదలచుకున్నది మూడు విషయాలు. 'Parliamentary Practice దృష్ట్యా వ్యవహరించవలసిన పద్ధతి ఉన్నది. Speaker should be no party member. ఇది చాలా ముఖ్యమైన వ్యవహారం. తమకు తెలియనిది కాదు. No party member గా ఉండడము మొదటి విషయము. రెండవది, తమరు custodian of the members' rights ఇక్కడ ఉండే సభ్యుల హక్కులను కాపాడవలసిన అవసరం తమ మీదే ఉన్నది. మూడవ విషయం, కొన్ని మనకు rules లో లేవు. We have to break the Assembly Rules and go ahead. ప్రజలకు సంబంధించిన reflections అసెంబ్లీలో చెప్పవలసిన పరిస్థితి వచ్చినప్పుడు చాలాసార్లు తమరు కూడ point out చేశారు. Rules లో ఆ విషయాన్ని చూపించండి అని. We have to break the Assembly Rules and then reflect the grievances of the public అనే వ్యవహారాన్ని దృష్టి లో పెట్టుకోవాలి. ఇది పార్లమెంటు లో చర్చకు వచ్చినప్పుడు rulesలో లేకపోయినప్పటికీ అది ప్రజా వాణిని ప్రతిబింబించేది అయితే తప్పకుండా break చేసి ఆ reflection ఇక్కడ ఉండాలనేది మనం దృష్టిలో పెట్టుకోవాలి. అన్నిటి కంటె తమరు మాజిల్లా వారు, రెండుసార్లు స్పీకర్ గా ఎన్నిక కావడం మాకు ప్రత్యేకత తమరు 1950లో జిల్లా బోర్డు ప్రెసిడెంట్ గా ఉన్నారు. అప్పుడు నేను head masterగా ఉన్నాను. 1962లో శాసనసభకు ఎన్నుకోబడినప్పుడు తమరు స్పీకర్ గా నేను సభ్యునిగా రావడం మరల ఇప్పుడు తమరు స్పీకర్ గా ఉండడం నేను సభ్యునిగా ఉండడం. ఇది నాకు చాల personal gratificationగా ఉన్నది. తమరి తీరుతెన్నులు చూసిన కొత్త పాత సభ్యులు అంతా తమ యొక్క గౌరవాన్ని తమ యొక్క నిష్పక్ష పాత వైఖరిని ప్రశంసిస్తారు. మాకు అధికారం లేదు సంఖ్యాబలంలేదు. కాంగ్రెసుకు అధికారం ఉన్నది, సంఖ్యాబలం ఉన్నది. అందువల్ల మేము సామాన్యంగా తప్పులు చేసే వ్యవహారం ఉండదు. కనుక తమరు Chief Justice మాదిరిగా న్యాయాన్ని చేకూర్చి ప్రతి పక్షాల హక్కులన్నీ కాపాడ తారని విశ్వసిస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సి. రంగయ్య (సింగనమల) :— అధ్యక్షా, మన తెలుగు దేశంలో సంవత్సరానికి ఒకసారి పండుగ వస్తున్నది. అయితే ఈ హైదరాబాద్ లో 5 సంవత్సరాలకు ఒక సారి పండుగ జరుగుతుందని విన్నామేగాని అయితే అటువంటి పండుగ మేము ఈ సారి తిలకించడానికి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు మాకు అవకాశం కల్పించారు. ఈ దినం తిలకిస్తున్నాను. ఈ పండుగలో అధ్యక్షుల వారిని చూస్తూ ఉంటే రాయలసీమకే గర్వకారణమని చెప్తున్నాను. మేము క్రొత్తగా ఎన్నికైన సభ్యులము. మాతో కొన్ని పొరపాట్లు కలగవచ్చు ఆ పొర పాట్లను తమరు తండ్రి బిడ్డలను ఏ విధంగా మన్నిస్తారో అదే విధంగా

మీరు మమ్ములను మన్నించాలని కోరుచున్నాను. సింగనమల నియోజకవర్గం ప్రజల తరఫున నా తరఫున ధన్యవాదాలు అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ ధనేకుల నరసింహం (ఉదయగిరి) :—అధ్యక్షా, ముక్కోటి ఆంధ్రుల తరఫున మీరు ఈ శాసన సభకు ఏకగ్రీవంగా అధ్యక్ష స్థానం అలంకరించడం శాసనసభకేగాక తెలుగు దేశానికంతటికీ గర్వ కారణం. ఈ నాటి వరకు ప్రభుత్వం చూపునకు అందకుండా ఉన్నటువంటి ప్రాంతాల వారి యొక్క వాణి ఈ శాసన సభలో వినిపింపజేయడానికి తమరు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటారని నేను నమ్ముతున్నాను. ఆంధ్రేతర ప్రాంతాలలో ఉన్న తెలుగు ప్రజల అవస్థలు వారి యొక్క యిబ్బందులను గురించి కూడ ఈ నాటి వరకు శాసనసభలో వినిపింపలేదు. వారి యిబ్బందులు కూడ సక్రమంగా వినిపింపజేయడానికి తమరు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. బలవంతులను గౌరవించవలసిందే గాని పేదలుగా ఉన్నవారిని రక్షించడంలో తమరు ఏమరు పాటు చూపరని మేము విశ్వశిస్తున్నాము. ఇక్కడ కాంగ్రెసు పార్టీ యితరపార్టీలు కూడ మిమ్ములను అభినందించడం విషయంలో పోటీలు పడుతున్నారు. పార్టీకి రాజీనామా యివ్వడం యివ్వకపోవడం అనేది నిర్ణయించుకోవలసింది తమరుగానే ఉంటారు. కాంగ్రెసు పార్టీ వరకు తమరు న్యాయవాదులుగానే ఉండవలసియుంటుంది. శాసనసభకు వచ్చినప్పుడు మీది న్యాయమూర్తి స్థానంగా ఉండాలని మాత్రమే మేము అభిలషిస్తున్నాము. విశ్వశిస్తున్నాము. నాపోటివారు ఎందరో శాసనసభ అనుభవం లేనివారు ఈ నాడు శాసనసభకు రావడం జరిగింది. ఇంతవరకు అనేక మంది మీతో ఉన్న పరిచయాలను సంబోధించి మాట్లాడినారు. కాని మేము అలా మాట్లాడే అవకాశాలు లేవు. లేకపోయినప్పటికీ మాకు, ప్రభుత్వంచే ఈనాటివరకు విస్మరించబడిన ప్రాంతాల యొక్క పరిస్థితులనన్నిటినీ శాసనసభలో సాకల్యంగా చర్చించే అవకాశం కల్పించాలని మీకు వినతి చేస్తూ, ఉదయగిరి నియోజకవర్గం ఓటర్ల తరఫున, నెల్లూరు జిల్లా ప్రజల తరఫున ప్రత్యేకించి మీకు అభినందనలు తెలియజేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ సి. వెంకటరావు (మైలవరం) :—అధ్యక్షా, తమరు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో మా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. గత అయిదు సంవత్సరాలుగా సభా కార్యక్రమాలను హుందాతనంతో సమర్థవంతంగా వ్యవహరించారు. ఆ సంగతి అందరికీ తెలిసినదే. తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం యావత్ ఆంధ్ర ప్రజానీకానికి ముదావహమైన సంగతి. వారికి మీ పట్ల ఉన్న గౌరవాన్ని ఈ విధంగా వ్యక్తపరుస్తున్నారు అనుకుంటున్నాను. ఈ శాసనసభలో కొత్తగా ఎన్నికైన వారు కొందరు, తిరిగి ఎన్నికైన వారు కొందరు ఉన్నారు. తిరిగి ఎన్నికైన వారికి అనుభవము ఉండవచ్చు. కొత్తగా ఎన్నికైనవారు విద్యావంతులైనా అనుభవంలేకపోవచ్చు. ఆ సందర్భంలో మీరు వారికి guidance యిస్తారని మేము అనుకుంటున్నాము. మీది గురుతరమైన బాధ్యత అని అందరికి తెలిసిన

విషయమే. మీ బాధ్యతలు ఏమిటో మాకు తెలిసినప్పటికి, మేము అప్పుడప్పుడు మీ ఓర్పును టెస్టు చేయడం జరుగుతూ ఉంటుంది. అటువంటి. సందర్భాలలో మీరు మమ్ములను రైటులైన్సులో పెట్టవలసిన బాధ్యత కూడా మీపై వుంటుం దని మనవి చేస్తున్నాను. మీరు అలంకరించిన పదవి పూలదొంతరపై షికారు చేసేటటువంటిది కాదు. ఐనప్పటికి, ఎప్పుడైనా మేము మీ ఓర్పును టెస్టుచేసే పరిస్థితులు వచ్చినప్పుడు మమ్ములను మీరు తప్పకుండా రైట్ లైన్సులో నడి పిస్తారని నేను ఆశిస్తున్నాను. అందుకుగాను భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించవలసినదిగా కోరుతున్నాను. మరొకసారి మీరు ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందుపూర్):—అధ్యక్షా, ఎన్నికల ఫలితాలు చూసిన తోడనే నాకు ఒక రకమైన అభిప్రాయం కలిగినది. కోవెలకుంట్ల నియోజకవర్గము నుండి తమరు ఎన్నికయినారనే వార్త విన్నతోడనే నాకోరకమైన అభిప్రాయం కలిగింది. మీతో ముఖ నాకు పరిచయం లేకపోయినప్పటికి, పత్రికా ముఖంగా తమరు యీ అయిదు సంవత్సరాలలోను శాసనసభా కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహించినదీ తెలుసుకుంటూ వుండిన కారణంగా వలన తమరు యీసారి కూడా ఏకగ్రీవంగా శాసనసభాధ్యక్షులుగా ఎన్నిక అవుతారని ఊహించాను. ఎందుకంటే మీరు మంత్రి కావాలని ఎన్నడూ ఆశించలేదు. మీరు గత అయిదేళ్ళుగా గడించిన అనుభవం దృష్ట్యా, యీ స్థానములో వుంటూ ప్రతిపక్షసభ్యులకు ఎక్కువ అవకాశమునిస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు సాకల్యంగా అర్థం చేసుకుంటూ వారి బాధలను గమనిస్తూ, క్షుణ్ణంగా అన్ని విషయాలను అర్థం చేసుకుంటూ ప్రజలకు న్యాయం కలుగజేసే విధంగా యీ సభా కార్యక్రమాలను నిర్వహించినందుకు తాము ఏకగ్రీవంగా ఎన్నిక కావాలని మేము ఆశించాము. ఈ రోజున కాంగ్రెసు పార్టీ తరువాత అత్యధిక సంఖ్యలో స్వతంత్ర సభ్యులు ఎన్నికావడం జరిగింది. ఇటువంటి సమయములో ప్రజాసమస్యలను దృష్టిలోవుంచుకుని, స్వతంత్ర సభ్యులకు ఎక్కువ అవకాశము నిస్తారని నేను ఆశిస్తున్నాను.

ఇంకొక విషయం. ఈనాడు దేశంలో అనేక రాష్ట్రాలలో ప్రతిపక్షాలు అధికారాన్ని చేపట్టాయి. ఇంతకుముందు నాగిరెడ్డిగారు చెప్పినట్లుగా, మన రాష్ట్రంలో మాత్రం తదువిరుద్ధంగా జరిగినది. మన పొరుగు రాష్ట్రాలలో ప్రతిపక్షాలు అధికారంలోకి వొచ్చాయి. ఇక్కడ మాత్రం ఆ విధంగాజరగలేదు. అందువలన యిప్పుడు ప్రజల అభిమానాన్ని ఎవరు చూరగొంటారనేది ఒకపరీక్షగా మన ముందు ఉంటుంది. ఈ పరిస్థితులలో సక్రమంగా కార్యక్రమాలను నిర్వ హించేందుకుగాను తాము న్యాయదీక్షతో, తగు అవకాశాలను మాకు కల్పిస్తారని ఆశిస్తున్నాను, తద్వారా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు యిక్కడ చర్చించ డానికి అవకాశం కలుగుతుంది. ఈనాడు ప్రత్యేకించి రాయలసీమ అందులో అనంతపురంజిల్లాలోని పరిస్థితులు చాలా హృదయ విదారకంగా ఉన్నాయి. వాటిని ఎప్పటికప్పుడు యిక్కడకు తీసుకువచ్చి తమ ముందు చెప్పడానికిగాను

మాకు ప్రత్యేకంగా అవకాశం ఎక్కువ యివ్వాలని కోరుతున్నాను. తాము ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు స్వతంత్ర అభ్యర్థులతరఫున హృదయపూర్వక అభినందనలు సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎమ్. కస్తూరీదేవి (గుడివాడ):— అధ్యక్షా, ప్రస్తుత పరిస్థితులలో మీరినాడు అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషించదగిన విషయం. మీతో నాకు ఎక్కువగా పరిచయం లేకపోయినప్పటికీ పెద్దల ముఖత: మీ యొక్క సమర్థతను గూర్చి ఎక్కువగా విని వుండడం జరిగింది. మీ యొక్క సమర్థత కారణంగానే మీరినాడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. అందుకుగాను నా హార్దిక అభివందనలు తమకు సమర్పిస్తున్నాను. ఈ శాసనసభలో మహిళా సభ్యులు ఎక్కువమంది లేకపోయినప్పటికీ, జనాభా లెక్కలలో నూటికి 52 మంది మహిళలు వున్నారు కాబట్టి, ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని శాసనసభా చర్చలలో మహిళలకు తాము తప్పకుండా ఎక్కువ అవకాశాన్ని యిస్తారని ఆశిస్తున్నాను. ఇతర మహిళాసభ్యుల తరఫున కూడా నేను ఆ విధంగా కోరుతున్నాను. ఈ సభ యొక్క గౌరవ మర్యాదలను కాపాడేందుకు మీతో మేము ఎల్లప్పుడు సహకరిస్తామనే హామీ యిస్తూ, మరొకసారి తాము ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు అభినందనలు తెలియజేస్తూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

شری صلاح الدین اویسی ( چارمینار ) ــ جناب صدر ـ مین اپنی پارٹی مجلس اتحادالمسلمین کی جانب سے آپکو دلی مبارکباد پیش کرتا ہون کہ آج آپ پھر اس عہدہ جلیلہ پر فائز ہوئے اور یہ نتیجہ ہے اسبات کا کہ آپ نے اپنی پانچ سالہ کارگزاری مین غیر جانبداری سے اس ایوان کی کار روائی کو چلایا اور اپوزیشن کا خیال رکھا ـ خاص طور پر مین اپنے تعلق سے کہونگا کہ مین نے مسلم اقلیت کے مسائل کو پیش کیا اور آپ نے اس کو تحمل کے ساتھ سنا اور موقع دیا کہ اس اسمبلی میں اقلیتون کے مسائل کو پیش کیا جائے ـ آج سارا آندھرا پردیش اسبات سے واقف ہے کہ سب سے بڑی چیز یہان پر اقلیتون کے مسائل ہیں ـ خاص طور پر مسلم اقلیت کے مسائل ) جو گونا گون اور الجھے ہوئے ہین ـ یہ بات آندھرا میں کھلکر سامنے آچکی ہے کہ کانگریس نے اپنے جن نمائندون کو کھڑا کیا تھا وہ بری طریقہ سے ناکام ہوچکے ہیں ـ یہ اسبات کی دلیل ہے کہ اب ان کا اعتماد باقی نہیں رہا ـ یا وہ اپنے چند شو بائیز (show boys) کو چند لوگون کو ساتھ لیکر

یہ سمجھتے ہیں کہ یہ ان کے ( مسلمان کے ) نمائندے ہیں تو یہ ان کی غلطی ہے۔ انہیں آج حقائق کے طور پر مسائل کا سامنا کرنا پڑیگا اور ان کو حل کرنے کی کوشش کرنی پڑیگی۔ اور وہ صرف وعدہ کرتے رہیں جس طرح سے کہ کانگریس کی وعدے کرنے کی عادت رہی ہے تو یہ مناسب نہوگا۔ دنیا حقیقت اور نتیجہ کی جگہ ہے نہ کہ صرف بلند بانگ دعوون کی۔ آج اکیس برس سے جو بلند بانگ دعوے ہورہے ہیں وہ غلط ثابت ہو چکے ہیں۔ آج اقلیتون کے مسائل ہیں اور میں آپ سے متوقع ہون کہ آپ میرے ساتھ پورا پورا تعاون کرینگے اور ہمیں ان کے مسائل پیش کرنے کا موقع دینگے۔ آج جمہوریت میں بھی اقلیتون کے ووٹس دیکھیں تو معلوم ہوگا کہ پانچ فیصد ووٹ بھی وہ ( کانگریس ) حاصل نہیں کرسکے اور یہ بات کھل کر سامنے آچکی ہے کہ آج اقلیتون کی کوئی نمائندہ جماعت ہے تو وہ اتحاد المسلمین ہے اور وہی اس اسمبلی میں ان کے مسائل کو پیش کرسکتی ہے۔ میں ان تمام کی جانب سے آپکو مبارکباد پیش کرتا ہون۔

శ్రీ యం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :—అధ్యక్ష మహాశయా, తమరు మరల ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హృదయపూర్వకంగా అభినందించుచున్నాను. గత అయిదు సంవత్సరాలలోను తమరు అధ్యక్షులుగా వుండి ఆయా ప్రజా ప్రతినిధులకు - పార్టీ విభేదాలు లేకుండా - ఒకేవిధమైన న్యాయదృష్టితో అవకాశాలు కల్పిస్తూ సభను నడిపించారు, అన్ని పక్షాల యొక్క ఆదరణనూ పొందారు. కాని, సభ్యులకు అవకాశము యివ్వడమే కాదు, శాసనసభ యొక్క ముఖ్యోద్దేశం; లక్షలాది ప్రజానీకం తరపున వారి ప్రతినిధులుగా ఎన్నికై వచ్చినవారు తమ సమక్షంలో తమద్వారా ప్రభుత్వానికి ప్రజల యొక్క కష్టనష్టాలను చెప్పినప్పుడు ప్రశ్నల రూపంలోను, ప్రతిపాదనల రూపంలోను, యితరచర్చలద్వారా- ప్రభుత్వం వాటిపై ఏ రకమైన వైఖరిని అవలంభిస్తున్నదో దఫదఫాలుగా పర్యవేక్షిస్తూ తద్వారా యీ సభాకార్యక్రమాల, ప్రజాప్రతినిధుల ఉపయోగానికి తోడ్పడుతారని నేను ఆశిస్తున్నాను. సభ్యులకు ఎక్కువ అవకాశం యివ్వడంవలన, ఉపన్యాసాలవలనూ- ఎక్కువ మంది హాజరు అయినందువలన ఏమీ ఉపయోగంలేదు. ప్రజాధనాన్ని లక్షలకొలది దుర్వినియోగం కావడమే అవుతుంది. ప్రజా సమస్యలు సభ్యులు ప్రభుత్వ దృష్టికి యీ వేదిక ద్వారా తీసుకువచ్చినప్పుడు కాము దఫదఫాలుగా ప్రభుత్వం వాటినెంతకు పరిష్కరించినది అని పర్యవేక్షించవలసిన అవసరం ఎంతయినా వున్నది. అందుకు మీరు తప్పకుండా ప్రయత్నిస్తారని నేను ఆశిస్తున్నాను. తాము ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు నా హృదయపూర్వక అభినందనలు అందజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి. ఇందిర (తెనాలి) :—పూజ్యులగు అధ్యక్షా, ఈ శుభసమయంలో మిమ్ములను గురించి, మీరు చేసిన సేవను గురించి ప్రశంసించాలంటే మాటలకు అందని భావాలెన్నోవున్నాయి. కాని, పైకి చెప్పలేని మా అసమర్థతకు ఎంతో సిగ్గుగావుంది. మమ్ములను మీ బిడ్డలుగా భావించి, సభాకార్యక్రమాలలో మా తప్పులేవైనావుంటే మందలించి, మాకు సరియైనవిధానం తెలియజేయ వలసినదిగా కోరుతున్నాను. ఇంతకంటే చెప్పవలసినదికూడా ఏమీలేదు. మీకు మాహృదయపూర్వకమైన అభినందనలు తెలియజేయుచూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధనపేట) :— అధ్యక్షా, ఈ సభకు ప్రప్రథమముగా రావడానికి అవకాశము కలిగినప్పటికి నేను మిమ్ములను అభినందించాలనే కాంక్షతో మాట్లాడడానికి సాహసిస్తున్నాను. ఈ సమయములో ముఖ్యమంత్రిగారి నుంచి మిగతా అనుభవమువున్న పెద్దలు స్నేహమువల్ల నేర్చుకొన్న విషయాలను సభదృష్టికి తీసుకొని వస్తువుంటే నిజముగా మేమందరము అదృష్టవంతులమని అనుకొంటున్నాము. మేము మొదటిసారిగా ఎన్నికయి 5 సంవత్సరాలు ఇక్కడ వుండే అవకాశములభించినప్పటికి, ఈ 5 సంవత్సరాలు తమరు అధ్యక్షులుగా వుండి అధ్యక్ష పీఠము నుండి తమరిచ్చే సలహాలను మేము నేర్చుకొనే అవకాశము కల్గడము మా అదృష్టమని భావిస్తున్నాను. నిన్న ప్రమాణము చేస్తూ మేము మా బాధ్యతలను సక్రమముగా నిర్వహిస్తామని ప్రమాణము చేశాము. ఈ అధికారమును చేపట్టే సందర్భములో ఈ 5 సంవత్సరాలలో జరిగిన, ఈ 2, 3 సంవత్సరాల కాలములో జరుగుతున్న పరిస్థితులు ఏమిటి? వారి పరిపాలనలో జరిగిన లోపాలను ఒకసారి స్మరించుకొని కాంగ్రెసు పార్టీలోని, ఇతర పార్టీల పెద్దలు అంతా కూర్చొని గతములో జరిగిన పొరపాట్లు ఏమిటి అని ఆలోచించుకొని సక్రమముగా అవకాశము యిచ్చే పద్ధతిలో నడచాలి బాధ్యతవుంటేనే బరువు తెలుస్తుందని ఇప్పుడే వ్యవసాయ శాఖామాత్యులు చెప్పారు. ప్రతి పక్షమువారు తమ బాధ్యతలను సక్రమముగా నిర్వహించి, బరువును సక్రమముగా మోస్తారనడానికి ఈ ఎన్నిక ఉదాహరణ. మీరు ఏకగ్రీవముగా ఎన్నికయినందుకు మరల అభినందిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి (అలంపూర్) :— అధ్యక్షా, మహబూబ్‌నగరు జిల్లా ప్రజల తరపునుంచి, మీ ఏకగ్రీవ ఎన్నికకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఇక్కడకు వచ్చిన తరువాత తమ విషయం దూరము నుంచి వినడముగాని, కొద్ది పరిచయముతో మీతో మాట్లాడడమువల్లగాని తెలిసినది. కాని ఈ రోజున కళ్లారా చూసినప్పుడు, ఈ పరిస్థితులలో ఇన్ని పక్షాల కూడిక అయిన ఈ సభలోపల ఇన్ని సంవత్సరాలుగా అందరిని ఒక త్రాటిపైన నడిపించే ప్రయత్నము చేశారు అంటే అది పెద్ద గొప్పవిషయము, ఇది అందరికి సాధ్యపడే విషయము కాదు అనుకొంటాను ప్రతి పార్టీవారికి, ప్రతి ప్రాంతమునుంచి వచ్చిన సభ్యులకు భిన్నాభిప్రాయాలు ఎన్ని వున్నప్పటికి మిమ్ములను ఏకగ్రీవముగా ఎన్నుకొనడములో వారు చూపిన ఐక్యత, భక్తి విశ్వాసాలు, ప్రేమ అందరి విషయములో సాధ్యమయ్యే విషయముకాదు. అది మీరు సాధించారు. సర్వేశ్వరుడు మీ ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రార్థిస్తున్నాను. కొత్తగా వచ్చిన సభ్యులకు మీరు మార్గదర్శకులుగా

వుండినడిపిస్తారని, ఈ 5 సంవత్సరాలలో శాసనసభ యొక్క గౌరవమును యావత్తు భారత దేశములో వెలుగులోకి తీసుకునివచ్చి కాపాడుతారని ఆశిస్తూ, ఈ 5 సంవత్సరాలు ఇట్లాగే తమరు అధ్యక్ష స్థానములో వుండి సరియైన మార్గములో నడిపిస్తారని ఆశిస్తూ శలవుతీసు కొంటున్నాను.

శ్రీ ఎ.వాసుదేవరావు (హుజూర్ నగర్):-అధ్యక్షా, తమ ఏకగ్రీవ ఎన్నికకు ఆంధ్ర దేశములో సంతోషించనివారు వుండరు. గత అసెంబ్లీలో సభ్యుడుగా నాతోటి వారికి తమతో వున్న పరిచయమును పురస్కరించుకొని స్వపక్ష, ప్రతిపక్షము వారు అనే భేదము లేకుండా సభ్యుల హక్కులను కాపాడడములో చాల నిర్మోహమాటముగా వ్యవహరించిన తీరు ఈసభ యొక్క గౌరవాన్ని ఇనుమడింప చేసినది. ఇంతకుముందు ప్రశంసించిన సభ్యులతో నేను ఏకీభవిస్తున్నాను. మా నల్లగొండ జిల్లా సభ్యులంటే చాల అప్యాయత తమకు వుండేది. కాని నల్గొండ జిల్లా సభ్యులంటే అటువైపే చూసేవారు, ఈ సారి చాల మంది ఇటువైపు వున్నాము. ప్రత్యేకముగా మా జిల్లా సభ్యుల ప్రజల పక్షాన ఈ సందర్భములో అభినందిస్తూ భగవంతుడు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని తమకు ప్రసాదించాలని ప్రార్థిస్తూ శలవుతీసుకొంటున్నాను.

Sri G. Sivaiah (Puttur):—I heartily congratulate you for having been elected unanimously in this House as Speaker for this turn. I just have one view to bring to your kind notice. I only say that the Treasury Benches should keep up the tradition and bring in the social legislation according to the needs of the people of Andhra Pradesh. If that is the view of the Treasury Benches you can certainly expect full and hearty co-operation from us. And Treasury Benches can maintain the high standards of this Andhra Pradesh Legislative Assembly and keep it up.

Certainly we can expect heated discussions at certain times only when there are bills on social and economic problems. During such periods, no doubt, the Treasury Benches are much experienced than have the numerical strength. But still we are also equally responsible along with them to fight for the people's cause and what we have promised for the people and a legislation is pushed through this Assembly. In view of this, we will certainly give a good fight through Parliamentary democratic lines. That has to be appreciated by the Treasury Benches and they should also take our view and our positions and we should all agree to it and work to bring up the standards of the people of this State. Your honour know as an Advocate that Parliamentary democracy has three wings, the legislature....

Mr. Speaker:— Is the hon. Member a practising Advocate ?

Sri G. Sivaiah :-I only mean that when I address you as a single word, that has to be added as your honour in respect.

Mr. Speaker :-'Mr. Speaker Sir' or 'Sir', or some thing like that.

Sri G. Sivaiah :-Thank you Mr. Speaker.

Mr. Speaker :-Chair is not addressed as your honour. There is no harm in addressing as your honour.

Sri G. Sivaiah :–I will correct it, Sir. Mr. Speaker, this has to be viewed and we will certainly cooperate in keeping up the traditions of this Assembly. Thanking you very much.

Mrs. M. Godfrey (Nominated) .-Sir,on behalf of the Anglo–Indians ofAndhra Pradesh and on my own behalf, I offer my congratulations to you. We pray for your good leadership during your term of office. We also give our whole–hearded support to the Congress party. Thank you, Sir.

శ్రీ జి. వి. అప్పారావు (స్వామి) :— అధ్యక్షా, ఈనాటికి సుమారు 25 సంవత్సరాల క్రిందట మనం కలిసి ఒక జైలులో చాలకాలం వుండడం జరిగింది. 15 సంవత్సరాల క్రిందట మీరు కర్నూలులోను, నేను విశాఖపట్టణంలోను జిల్లా బోర్డుల అధ్యక్షులుగా సహచారులుగా చాలాకాలం పనిచేశాము. ఈ నాటికి దైవవశాత్తు మీరు యీ సభాధ్యక్షులుగా వుండడం, యీ సభలో నేను సభ్యునిగా వుండి మిమ్ములనభినందించడం—యీ భాగ్యం నాకు కలగడం ఒక ప్రత్యేకమైన అదృష్టం. కాని జైళ్లలో ఆ నాడు మనం ఊహించిట్లు, ఆశించినట్లు ఇది మీకు ఒక ప్రముఖమైన స్థానం కాదు అన్న సంగతి నాకు తెలుసు. అయినా, యీనాడు మిమ్ములను అభినందించే అదృష్టం నాకు కలిగించినందుకు నేను సంతోషించు తున్నాను. అధ్యక్షా, నిరాశ్రయే నశోభంతీ, పండితా వనితాలతా అని పెద్దలు చెప్పారు. ఆవిధంగా, పదవివుంటే కొంతమంది శోభిస్తారు. కొంతమంది వ్యక్తు లకు పదవులు అలంకారం కొంతమంది పదవులకు ఒక వున్నత స్థాయిని, ప్రాముఖ్యాము, హంగును, అలంకారాలను యిస్తారు. ఆ కేటగిరిలోకి చెందిన ఉత్తమ నాయకులు మీరు, అటువంటి శ్రేణికి చెందిన మిమ్ము అభినందించడం నాకు చాల సంతోషం. ఈ వేళ యీ శాసన సభ అధ్యక్ష స్థానానికి మీరు ఒక ప్రత్యేకమైన ప్రతిభావంతమైన శక్తిని—నిరూపించచేశారు. తద్వారా ఆంధ్ర దేశానికి ఒక ప్రత్యేకమైన గౌరవాన్ని తాము ప్రసాదించగలిగారు. ఈ సందర్భంలో ఒక విషయం తమదృష్టికి తేవాలనుకుంటున్నాను. మీ ఏకగ్రీవఎన్నికలో ప్రతిపక్ష సభ్యులు సముచితమైన, సమయోచితమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఇది చాల ప్రశంసనీయమైన విషయం. ఇది చిన్న విషయం కాదు. ప్రభుత్వ సభ్యులు చిన్న విషయంగా దీనిని తీసుకుంటే చాల పొరపాటు. మిత్రులు కొంతమంది మాట్లాడారు కాబట్టి నేనొక విషయం చెబుతున్నాను. ఆంధ్ర పత్రికలో ఒక మహోన్నతమైన రత్నాన్ని ఆంధ్ర పత్రిక ఎడిటర్ గారు మనకు ప్రతిదినము అందజేస్తున్నారు. అది

ఒరు లేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నరులకు నొవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్—

అది పరమధర్మం, మహాభారతంలో చెబుతున్నారు. ఇప్పుడు ప్రతిపక్షాలు కొన్ని రాష్ట్రాలను పరిపాలిస్తున్నవి. ఆయారాష్ట్రములలో కాంగ్రెసు వారిని ఎటువంటి ఉన్నత- ఉదారదృష్టితో చూస్తున్నారో ఆవిధంగానే ఇక్కడకూడ చూడాలని

మనవిచేస్తున్నాను. ఇతరరాష్ట్రాలు చాల ఉదారంగా వ్యవహరిస్తున్నాయని వింటున్నాను. మదరాసులో ప్రత్యేకించి వమంతటచాము ప్రభుత్వాన్ని నిర్మించిన పార్టీవారు ప్రతిపక్షాల దగ్గరకు పోయి డెప్యూటీ స్పీకరుపదవి మీకు యిస్తున్నాము, హర్షించి, ఆమోదించండి అని రిక్వెస్ట్ చేసినట్లు పత్రికలలో చూస్తున్నాము. ప్రతిపక్షసభ్యులు తాము ప్రభుత్వాన్ని చేపట్టిన వెంటనే ఎంత ఉదారతను చూపించారోనని దేశమంతా ఒక్కసారి ప్రశంసించింది. ఈనాడు ప్రతిపక్షాలు చెప్పే సూచనలు ప్రభుత్వపక్షంవారు ఆమోదించడం ఉన్నతమైన పని. ఇక్కడ శాసనాలు చేస్తున్నాము, వాటి అమలు ఎట్లా జరుగుతోందనే విషయంలో ప్రభుత్వం ఒక ప్రత్యేకదృష్టి పెట్టాలి. ఆ అమలుయొక్క తీరుతెన్నులు గ్రహించడం చాల అవసరం. పటుతరమైన నాయకత్వంక్రింద ఆంధ్ర దేశం మంచి భవిష్యత్తుపొందుతుందని, ఆదర్శప్రాయమైనదిగా వుంటుందని ఆశిస్తున్నాను. తమరు ప్రభుత్వపక్షాన్ని, ప్రతిపక్షాన్ని సమానమైన దృక్పథంతో చూస్తూ తమ ఔన్నత్యాన్ని శక్తిసామర్థ్యాలను ప్రదర్శించి ఆంధ్ర దేశం యొక్క అభినందనలను తిరిగి పొందుతారని ఆశిస్తూ, మిమ్ముల నభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. గోవిందదాసు (ఆలూర్) :— అధ్యక్షా, నేను యీసారి ఆంధ్ర రాష్ట్ర శాసన సభకు సభ్యునిగా వచ్చినందుకు చాల సంతోషిస్తున్నాను. 1937 వ సంవత్సరంలో ప్రథమ కాంగ్రెసు గవర్నమెంటు జరిగినప్పుడు నేను మదరాసు గవర్నమెంటులో మెంబరుగా వున్నాను. అక్కడ అప్పుడు జరిగే విషయాలు —వారు చెప్పేది నాకు అర్థంకాదు, నేను చెప్పేది వారికి తెలియకుండా వుండేది. 52 వ సం. వరకు నేను అక్కడ మెంబరుగా వున్నాను. తరువాత ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నన్ను కాన్‌స్టిట్యుయంట్ అసెంబ్లీకి మెంబరుగా పంపారు. అప్పుడు నాకు యిచ్చిన అవకాశం విడనాడకుండా నేను తెలుగులోనే మాట్లాడాను. తెలుగులో మాట్లాడినందుకు ఆంధ్రదేశంనుంచి ఎంతో మంది జనం తమ సంతోషం తెలుపుతూ నాకు ఉత్తరాలుకూడ వ్రాశారు. ఈనాడు మన అసెంబ్లీలో అన్ని విషయాలు తెలుగులో జరుగుతుంటే నేను మెంబరుగా రావడం సంతోషంగా వున్నది. మీరు మాజిల్లావారు తమరు ఒకసారికాదు, రెండవసారి కూడ ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి వచ్చినందుకు సంతోషం. మీతో నాకు 1937 వ సంవత్సరం నుంచి పరిచయం వున్నది కనుక మీ గురించి నేను చెప్పాలి. విద్యాధికులు, మహావ్యక్తులు అయిన మీరు భక్తి విశ్వాసాలు కలవారు. మీకు యీ గౌరవం వచ్చినందుకు హృదయపూర్వకంగా మిమ్ముల నభినందిస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం):—గౌరవ అధ్యక్షా, తమరు ఈ శాసనసభకు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు రిపబ్లికన్ పార్టీతరఫున మరొకసారి మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ సభలో ప్రతిపక్షం, ప్రభుత్వ పక్షం అనే భేదం లేకుండా తమరు ఈ అయిదు సంవత్సరాల కాలంలోను నిష్పక్షపాతంగా వ్యవహరించి సభా గౌరవాన్ని, మర్యాదను ఇనుమడింప చేయాలని మిత్రులందరు చెప్పిన విషయమే. దానికి నిదర్శనంగా గత అయిదు సంవత్సరాలుగా మేము వింటున్నాము; చదువుతున్నాము. తమరు చాలా నిష్పక్షపాతంగా వ్యవహ

రించారని మంత్రులైనప్పటికి అవసరమయితే కూర్చోవాలని నిర్దేశించి ప్రతిపక్షాలకు అవకాశం యిచ్చేవారని మాకు తెలుసు. జనరల్‌గా public opinion mobilise చేయడం శాసన సభ్యుల కర్తవ్యమని మనకందరకు తెలిసినదే. ప్రతిపక్షమనేది ప్రభుత్వం ఏది చెబితే దానిని కాదనడమే అనే ధోరణి ప్రజలలో వ్యాపింప చేయడానికి ప్రభుత్వ పక్షంలో కూర్చుండే పెద్దలు చాలావరకు బాధ్యులు. లచ్చన్నగారు చెప్పినా, మరొకరు చెప్పినా, constructive criticism ను తీసుకుని ఆంధ్ర దేశంలోని 3½ కోట్ల ప్రజల దైనందిన సమస్యలకోసము కృషిచేయడమే ప్రధానమైన ఉద్దేశం. ఇంగ్లీషు పార్లమెంటరీ హిస్టరీలో చూస్తే ప్రతిపక్ష నాయకునికి జీతం నిర్దేశించి గౌరవించి ప్రభుత్వమే పోషించడం చేస్తున్నది. ఆంధ్ర దేశంలో కూడా ప్రభుత్వ పక్షంవారు ప్రతిపక్షాలను న్యూనత చేయడంకాని వారు చెప్పినదానిని తక్కువ అంచనా వేయడంకాని మంచిదికాదని ట్రెజరీ బెంచీలలోని పెద్దలు తెలుసుకోవలసిన విషయం. తమరు ఈ శాసనసభలో అత్యున్నత పదవి వహిస్తూ దాని గౌరవాన్ని ఇనుమడింప జేయడంలో మిగిలిన ప్రతిపక్షాలతో పాటు మా పార్టీకూడా సర్వసన్నద్ధంగా ఉండి మీకు సహకారం ఇచ్చి ఆంధ్ర ప్రజల అభిమతాన్ని ప్రతిబింబింప చేయడానికి సహకారంగా ఉండగలమని మరొకసారి సవినయంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) :—అధ్యక్షా, ఈవేళ శాసనసభలో మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు మా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. సార్వత్రిక ఎన్నికలు తరువాత కొన్ని రాష్ట్రాలలో ఇతర పార్టీ ప్రభుత్వాలు వచ్చి మరొక విధంగా నడిచేటప్పుడు మన శాసనసభపైకూడా వాటి తాలూకు ఛాయలు కొంతవరకు పడుతూంటాయి. గత అయిదు సంవత్సరాలలో తమరు చూపించిన హుందాతనం, తమరు నెలకొల్పిన సత్సాంప్రదాయాలు శాసన సభకు క్రొత్త వన్నె, క్రొత్తవెలుగు తీసుకువచ్చి సభ అంతస్థును పెంచాయని మనవిచేస్తున్నాను. గత అయిదు సంవత్సరాల తాలూకు అనుభవాన్నిబట్టిచూస్తే ఇదివరకు మద్రాసులో శివషణ్ముఖం పిళ్ళేగారు, సత్యమూర్తి (శి) గారలకు మించిన హుందాతనంతోను సత్సాంప్రదాయాలతోను నడిపించినందువల్లనే తిరిగి ఈ స్థానానికి ఎన్నుకోబడడం జరిగింది. బుచ్చి అప్పారావుగారు చెప్పినట్లుగా యిది మీకు అత్యున్నతమైన పదవేమీకాదు, అయినప్పటికి శాసనసభ అధిపత్యం అనే గౌరవస్థానం మీకు లభించినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అపోజిషన్ సభ్యులు చెప్పినట్లుగా తమరు కేవలం ఒకే పక్షం వహించకుండా కుడివైపుకూడా చూస్తూంటే మా ప్రాంతంలోని ప్రజల తరపున మేము ప్రాతినిధ్యం వహించి చెప్పుకోడానికి అవకాశం యిస్తారని ఆశిస్తున్నాను. మరొకసారి తమరిని హృదయపూర్వకంగా అభినందిస్తూ భగవంతుడు తమకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి టి. ఎన్. అనసూయమ్మ (తంబళ్లపల్లి) :— పూజ్యులైన అధ్యక్షుల వారికి నెల్లూరు, రాయలసీమ స్త్రీలందరి తరపున అభినందనలు తెలుపుకుంటూ నమస్కారాలు చేస్తున్నాను. నేను ఇక్కడకు క్రొత్తగా వచ్చాను. గత

అయిదు సంవత్సరాలలోను తమరు ఎంత నిష్పక్షపాతంగాను ఎంత ప్రతిభతోను సభను నడిపినారో అందరము విని ఉన్న సంగతే. రాబోయే అయిదు సంవత్సరాలలోను క్రొత్తవారమైన మాకు ఎట్లా నడుచుకోవాలో నేర్పిస్తారని సభ గౌరవమర్యాదలను పెంపొందించి యావద్భారత దేశంలోను గర్వకారణంగా చేస్తారని నాకు ఎంతో నమ్మకం ఉంది. కేంద్రంలో స్పీకరుగా సంజీవరెడ్డిగారు ఇక్కడ తమరు ఉండడం మాకందరకు గర్వకారణం. మీ అధ్యక్ష పదవి 'సభూతోనభవిష్యతి' అన్నట్లుగా జరుగుతుందని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటరత్నము (సంవర) :— అధ్యక్షా, అఖిలాంధ్ర ప్రజల తరపున ఎన్నికైన శాసనసభ అధిపతిగా ఉన్నత స్థానం అలంకరించిన తమకు హృదయపూర్వకమైన అభినందనలు అర్పిస్తున్నాను. ఇదివరలో శాసనసభ అనుభవంలేక తొలిసారిగా ప్రవేశం కలిగిన మాకు మిమ్ములను అభినందించే మహాభాగ్యం కలిగినందుకు అభినందిస్తున్నాను. మీ ధీశక్తి, కార్యదక్షత ప్రతిభాముఖంగాను అప్పుడప్పుడు ఇక్కడకు వచ్చినప్పుడు visitors' gallery నుంచి తెలుసుకుని ఎంతో ఆనందించేవాణ్ణి. ఇప్పుడు ఎంతోమంది గౌరవసభ్యులు అభినందనలు తెలియ జేసారు. సంతోషం. మరొక సారి మిమ్ములను అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి (మేడ్ చల్) :— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు తమరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందులకు మేము అందరము సంతోషిస్తున్నాము. గత అయిదు సంవత్సరాలుగా తమరు ఎంతో ప్రేమతో, ఆదరముతో, శ్రద్ధతో, ఏనాడు కోపం లేకుండా, అన్ని పక్షాలవారిని సంతోష పెడుతూ మన శాసనసభకు మంచి పేరు తెచ్చారు. అందువల్లనే తమరు ఏకగ్రీవంగా మరల ఎన్నిక అయినారు, ఇక ముందు కూడా ఆ విధంగానే శాసన సభను చక్కగా నడిపించగలరని ఆశిస్తున్నాము. స్త్రీలమైన మేము మాట్లాడేదే తక్కువ, మాట్లాడేవారికి తగు సమయం ఇచ్చి ఎవరిని అసంతృప్తి పరచకుండా ఉంచారు. ఈసారి అనేక మంది సోదరీమణులు చదువుకున్నవారు సభ్యులుగా వచ్చారు. వారందరిని తమ ధ్యానంలో ఉంచుకుని సమయం ఇస్తారని ఆశిస్తున్నాను. భగవంతుడు తమకు శాంతి, ఆరోగ్యం ఇస్తారని ప్రార్థిస్తున్నాను. మరొకసారి తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు) :— అధ్యక్షా, తమరు ఈ శాసనసభకు తిరిగి అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషం. గతసారి అధ్యక్ష పదవిలో ఉండి మీరు చేసిన న్యాయమైన తీర్పులు, కార్యక్రమాలు ఎంతో సమర్థనీయంగా ఉన్నవి. అయినప్పటికి ప్రతి పక్షాల వారు మిమ్ములను కూడా వదలిపెట్టలేదు. మీకు కూడా పోటీ పెట్టారు. మీరు సాధారణ ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించి శాసనసభకు వచ్చారు. ఇక్కడైన మీకు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు ప్రతి పక్షాలను అభినందిస్తున్నాను. ఈ అయిదు సంవత్సరాలలోను మీరు న్యాయమైన పరిపాలన జరుపుతారని

ఆశిస్తున్నాను. భగవంతుడు మీకు ఆయురారోగ్యములు ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. సరోజినీ పుల్లారెడ్డి (మలకపేట) :— అధ్యక్షా, ఈ మహాసభకు యేకగ్రీవంగా యెన్నికయిన తమరిని మా సోదరీమణుల తట్టునుంచి, నా తట్టునుంచి అభినందిస్తున్నాను. భారత దేశంలో ఆంధ్ర రాష్ట్రం మరొకసారి ఒక యునిక్ యెగ్జెంప్లరీ యెగ్జాంపిల్ సెట్ చేసినందుకు గర్విస్తున్నాను. దీనిలో పెద్దగౌరవం ప్రతిపక్ష నాయకులకు దక్కిందని భావిస్తున్నాను. అంతే కాకుండా పెద్దలు పూజ్యనీయులు శ్రీ లచ్చన్నగారు చెప్పినారు. తమరు బహుశా కాంగ్రెసు పార్టీలో ఉండడం యెంతవరకు న్యాయమో ఆలోచించుకోవాలన్నారు. అయితే యీ మధ్య శ్రీమతి గాంధిగారు యితర పార్టీవారికి కూడా ఆదేశాలు యివ్వడంతో కొంత సందేహం కలిగింది. శ్రీమతి గాంధిగారు కాంగ్రెసు పార్టీకి నాయకత్వం వహిస్తున్నారా లేక ప్రతిపక్షాలవారందరికి నాయకత్వం వహిస్తున్నారా అనే సందేహం కలిగింది. తమరుకూడా పెద్ద నాయకులలో ఒకరు. తమరు పార్టీలకు అతీతంగానే తమబాధ్యతలను నిర్వహిస్తారనడంలో నాకు యేవిధమైన సందేహమూ లేదు. ప్రతిపక్షాలవారికి కూడా యేమీ భయం ఉండవలసిన అవసరం లేదు. భగవంతుడు తమకు ఆయురారోగ్యములు ప్రసాదించాలని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జి. యల్. తిమ్మయ్య (ఆదోని) :— అధ్యక్షా, తమరు యీ దఫా రెండవసారి యెన్నిక కావడం మా జిల్లాకే కాకుండా, రాష్ట్రానికి గర్వ కారణం. దీనికంతా తమరు నిష్పక్షపాతంగా ప్రతిపక్షమనిగాని కాంగ్రెసు వారని గాని లేకుండా వ్యవహరించడమే దీనికి ముఖ్య కారణం అవుతుంది. తమరు కాంగ్రెసులో దేశానికి చేసిన సేవకు నిదర్శనంగా తమరిని స్పీకరుగా యేర్పాటు చేసినప్పుడు తమరు నిష్పక్షపాతంగా వ్యవహరించినారు. తమరు రెండవదఫా కూడా యేకగ్రీవంగా యెన్నిక అయినందుకు అభినందిస్తూ యిదే ప్రకారంగా ఉండడానికి భగవంతుడు తమకు ఆయురారోగ్యములను వృద్ధి చేయాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

Sri P. O. Satyanarayana Raju (Yemmiganur) :— Mr. Speaker, Sir, as one coming from your district and belonging to the same party, I feel it is my proud privilege toe xtend hearty felicitations to you. I pray God that you will be given more strength to conduct the deliberations of this House in a fitting manner. Thank you, Sir.

శ్రీ పి. వెంకటరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సభాపతిగా తిరిగి యేకగ్రీవంగా యెన్నికయిన సందర్భమును పురస్కరించుకొని నా హృదయ పూర్వకమైన అభినందనలను అందజేస్తున్నాను. గత అయిదు సంవత్సరాలుగా తమరు తీర్చి దిద్దిన ధోరణి, అసెంబ్లీ కార్యక్రమాలను తమరు నడిపించిన నిష్పక్షపాత పద్ధతి చాలమంది ప్రశంశనీయంగా చెప్పారు. నేను తమకు సూచనలివ్వడం సాహాసమే అవుతుంది. అయితే ఒక విషయం మనవి చేయదల్చుకున్నాను. గత 5 సంవత్సరాలు మీరుయువకులకు డిబేట్సు విషయంలో

ప్రోత్సాహం యిస్తూవచ్చారు. దానికి నా ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను. అయితే అప్పటికీ కొంత అన్యాయం జరుగుతూవచ్చింది. ముఖ్యంగా కాంగ్రెసు పార్టీకి సంబంధించి చెప్పాలంటే ముందు పేర్లు యిచ్చినటువంటివారికి ఎక్కువ అవకాశం, వెనుక యిచ్చినటువంటివారికి తక్కువ అవకాశం యిస్తూ ఒకొక్కక్క పర్యాయం అవకాశం లభించక పోవడం జరుగుతూ వచ్చింది. అందుచేత యువకులకు ప్రోత్సాహం యిచ్చి శాసనసభలో అనుభవం గడించడానికి యింకా యెక్కువగా అవకాశం యివ్వాలని మరొకసారి మనవిచేస్తూ మరొకసారి యీ సందర్భంలో హృదయ పూర్వకమైన అభినందనలు సమర్పిస్తున్నాను.

*Sri K. V. Vema Reddy (Kadiri)* :— Mr. Speaker, Sir, I rise to offer my felicitations for your unanimous election as Speaker of this august House My association with you for more than two decades in various capacities—as President of the District Board and legislator of the Composite Madras, Andhra and Andhra Pradesh States—is proof for expression of my felicitations. Your legal acumen, impartial and cosmopolitan outlook, and sense of justice deserve this high office. Your know, Sir, you had a very rich experience and your brilliant record of service is most commendable. I am sure that, with the co-operation of this august House and with the co-operation of this leadership of Sri K. Brahmananda Reddi who has a benevolent outlook, you would discharge your duties. You also remember, Sir, that position is ephemeral and good name and reputation go to posterity. I am sure God will bless you with good health and you would discharge the duties to the best of your ability. Thank You.

మిస్టర్ స్పీకర్ :— చాల మంది మాట్లాడిన కారణంచేత యింక యెవ్వరూ మాట్లాడడానికి అవకాశం యివ్వడానికి వీలులేదు కాబట్టి క్షమించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— అధ్యక్షా, మీరు యేకగ్రీవంగా యెన్నికయినందుకు చాలా సంతోషిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో యేకగ్రీవం అంత అవసరం కాకపోయినా మేమందరము మిమ్ములను యేకగ్రీవంగా యెన్నుకున్నాము కాబట్టి మీపైన యెక్కువ బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను. డెమోక్రసీలో కంటెస్టు చాలా యింపార్టెంటు సబ్జెక్టు. అయినప్పటికీ మేము యేకగ్రీవంగా మిమ్ములను యెన్నుకున్నాము కాబట్టి ప్రతిపక్షాలకు కన్సిడరేషను యిస్తూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలను యే విధముగా రక్షించాలో అసెంబ్లీలో తోడ్పడతారని అందుకు మార్గం చూపిస్తారని ఆశిస్తున్నాను. ప్రజాస్వామ్యం యొక్క భవిష్యత్తు యువకులపైన ఆధారపడి ఉంది కాబట్టి మీరు అనేక రకాలుగా యోచించి యువకులకు ప్రోత్సాహం యిస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో అసెంబ్లీలో హుందాగా జరిగించనిచెప్పారు. ఇకముందు కూడా హుందాగా జరగడానికి ప్రభుత్వపక్షం ప్రతిపక్షసభ్యులు అందరు బాధ్యత వహించాలి. తరువాతకూడ వెనుకటివలెనే నిష్పక్షపాతంగా చేస్తారని ఆశిస్తున్నాను. ప్రజాస్వామ్యం రక్షించడంలో సహకారం చేస్తారని ఆశిస్తూ తమరు యేకగ్రీవంగా యెన్నికయినందుకు సంతోషిస్తూ ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ భూపతిరాజు విజయకుమారరాజు (భీమవరం):— అధ్యక్షా, నేను భీమవరం నియోజక వర్గము నుంచి ఎన్నిక అయిన భూపతిరాజు విజయకుమార్ రాజును. మీరు ఏకగ్రీవముగా ఎన్నికయిన సందర్భములో నా తరపున, మా నియోజకవర్గ ప్రజల తరపున మీకు అభినందనలు శుభాకాంక్షలు తెల్పుతున్నాను. ఈ సందర్భములో ఒక విషయము చెప్పడము ధర్మమని భావిస్తున్నాను. మేము యువకులము యువకరక్తము ప్రవహిస్తూవుంటుంది ఉద్రేకముతో వుంటాము. అయితే ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఇతర రాష్ట్రాలు కొన్నింటిలో ప్రతిపక్షాల ప్రభుత్వాలు రావడము జరిగింది. వారు చూపుతున్న మార్గాలు కాంగ్రెసు ప్రభుత్వాలు చూసి Expenses మనవి వున్న Financial difficulties ని దృష్టిలో పెట్టుకొని, వారికివున్న పెద్ద పెద్ద భవనాలు, కార్లు విడిచి పెట్టి, ఆదర్శవంతముగా నడిచినట్లయితే గాంధి సిద్ధాంతాలను ఆదర్శముగా పెట్టుకొని చేసినట్లుగా భావిస్తాము. ప్రజలు భావిస్తారు. ప్రజలు వారికి సన్నిహితులు అవుతారు. అటువంటి సన్నిహితత్వం ప్రజలతో వారు ఏర్పాటు చేసుకోవలసిన ధర్మం వుంది. దానితో పాటు కొత్త ధనము శాసనసభకు చేసినవారు అవుతారు. కాబట్టి అటువంటి త్యాగమైన నిర్ణయాన్ని చేయదలచుకొంటే మాకువున్న పరిమితిలో మేముకూడ సహకరిస్తాము. మీతో నాకు సన్నిహితత్వంలేదు కాని 1947లో నాకు 10సంవత్సరాల వయస్సు. ఆనాటినుంచి మాతల్లిగారు శాసనసభ్యురాలు. ఆతరువాత మా తండ్రిగారు శాసన సభ్యులు అవడము మూలముగా ఎప్పటికప్పుడు శాసన సభలోని గాలరిలో నేను కూర్చొని స్పీకరు నిర్వహించే విషయాలు చూసితిని ఈ రోజున మీరు అధ్యక్ష స్థానములో వుండడము, ఈ సభలో నేను సభ్యునిగా ఎన్నిక కావడము నా అదృష్టముగా భావిస్తున్నాను. మా తండ్రిగారికి మీరు స్నేహితులు కాబట్టి మిమ్ములను నేను పితృతుల్యులుగా భావిస్తున్నాను. మా నియోజక వర్గ ప్రజల కష్ట సుఖాలను చెప్పుకోడానికి అవకాశాన్ని ఇస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కటారి మునిస్వామి (సత్యవేడు):— అధ్యక్షా, మీరు నిష్పాక్షికముగా వుండాలని అందరూ కోరారు. కాని అది నావల్ల తప్పిపోయింది. నేను అర గంట ముందు చీటి పంపి వుంటిని. అది ఏ మైనదో నాకు తెలియదు. అయినా ఇప్పుడు తమ పెర్మిషన్‌తో మాట్లాడుతున్నాను. నేను మన రాష్ట్రానికి తొలి మెట్టు అయిన సత్యవీడు తాలూకా నుంచి స్వతంత్రపార్టీ సభ్యునిగా ఎన్నికైన కటారి మునిస్వామిని సత్యవీడు పటాస్కర్ అవార్డువల్ల మద్రాసు రాష్ట్రము నుంచి మన రాష్ట్రములో కలిసినది అదిచాల వెనుకపడిన ప్రాంతము గత ఎన్నికలలో 688 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఈసారి అట్టడుగున వున్న ప్రజలతరపున 10 వేల ఓట్ల మెజారిటితో శాసన సభ్యుడుగా రాగలిగాను. అన్నిపార్టీలనుంచి అభ్యర్థుల తరపున మీరు ఏకగ్రీవముగా ఎన్నికయినందుకు మా ధన్యవాదాలర్పిస్తున్నాను. హరిజన అభ్యర్థులు మా హృదయాలలో వున్న భావాలకు సరియైన అవకాశాలు అందక అభివృద్ధిని కాంక్షిస్తూ ఆవేశాలతో వుంటాము. ప్రభుత్వముతో పోరాడే సందర్భములో మీరు మాకు కావలసిన అవకాశాలను ఇప్పిస్తారని ఆశిస్తున్నాను. ఇది భారత దేశములో ఆనాటి భారత సభ అని చెప్పడానికి సాహసిస్తున్నాను. భారతసభలో అటు కౌరవులు అధికార సంఖ్యా బలముతో

వున్నవారు. పాండవులు సంఖ్యాబలము తక్కువయినప్పటికి ధర్మబలముతో వున్నవారు మీరు భీష్మాచార్యులులాగ కౌరవ పక్షములో వున్నప్పటికి పార్టీ దృష్ట్యా అటువున్నప్పటికి మీరు కాంగ్రెసు పార్టీ నుంచి రాజీనామా ఇవ్వని పక్షములో భీష్ముని వలె కౌరవపక్షములో వున్నప్పటికి ధర్మపక్షము అయిన మైనారిటీ పక్షానికి అవకాశాలు ఇప్పించి అట్టడుగునవున్న ప్రజల ప్రతినిధులుగా వచ్చిన శాసన సభ్యులకు సరియైన అవకాశాలు ఇస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడే విన్నాను. మీరు ప్రధాన ఉపాధ్యాయులు అని నేను ఉపాధ్యాయ వర్గములు అని నేను ఉపాధ్యాయవర్గము నుంచి వచ్చిన అభ్యర్థిని అని చెప్పడానికి సాహసిస్తున్నాను. మీరు ఉపాధ్యాయులకుకూడ సరియైన అవకాశాలు కల్పిస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ మాలె వెంకటనారాయణ (ఏలూరు):— అధ్యక్షా, ఇంతవరకు ప్రతిపక్షమువారికి అధిక సమయము ఇచ్చారని భావిస్తున్నాను. ఏమైనప్పటికికూడ ఇప్పుడైన మిమ్ములను హృదయపూర్వకముగా పశ్చిమ గోదావరి జిల్లా తరపున, ముఖ్యముగా ఏలూరు పట్టణ ప్రజల తరపున అభినందించే భాగ్యము కలిగినందుకు సంతోషిస్తున్నాను. ఈ రోజున అనేక రాష్ట్రాలలో స్పీకరు పదవికి అనేక రకాలైన పోరాటాలు జరగడము, అనుకోవని సత్యాలు జరగడము ఈ రోజున పత్రికల ద్వారా తెలుసుకొన్నాము. కాని ఇక్కడ మాత్రము ఏకగ్రీవముగా తమరు ఎన్నిక అవడము చాల ఆనందము ఇది మీయొక్క ఘనతను, ప్రధానముగా ముఖ్యమంత్రిగారి రాజకీయ చతురతను ఒప్పుకోడానికి చరిత్రాత్మక సంఘటనగా భావిస్తున్నాను. ఆంధ్రప్రజలు భావిస్తున్నారు. ఈ సమయములో ప్రతిపక్షాల వారు కాంగ్రెసు సభ్యులు మిమ్ములను పక్షోదుడుగా పోల్చి తే చానిని తీసుకొని ప్రతిపక్షములోని, కొందరు కాంగ్రెసు రాజ్యాన్ని రావణరాజ్యముగాను, హిరణ్యాకశిపుని రాజ్యముగాను. పోల్చడము న్యాయముకాదు. భావ్యముకాదు ఒకసారి పురాణ ఇతిహాసాలను తిరగవేస్తే హిరణ్యాకశిపుని రాజ్యములో ప్రతి పక్షము అనేది లేదు కాని ఈ రోజున కాంగ్రెసు రాజ్యములో కావలసినన్ని ప్రతి పక్షాలు వర్ధిల్లుతున్నవి. ఇదే ప్రబలమైన సాక్ష్యము. కౌరవ సైన్యము క్రింద పోల్చడము అధర్మము. అటువంటి పోలికలు తెస్తే ఇతర రాష్ట్రాలలో ప్రతి పక్షములుగా వున్నప్పుడు ప్రభుత్వములో వున్నవారు కౌరవ సైన్యము రాజ్యము చేస్తున్నారా? అందువల్ల అటువంటి పోలికలు చేయకుండా సవ్యమైన విషయాలు మాట్లాడు కొనడము మంచిది. లేకపోతే ఒకరిని ఒకరు విమర్శ చేసుకొనడము తెలుస్తుంది. నూతనముగా ఎన్నికయిన మాలాంటి సభ్యులు నేర్చుకోవలసిన విషయాలు చాల వుంటాయి. 170 మంది వరకు కొత్తగా వచ్చిన వారము. మీ నుంచి తెలుసుకోవలసినవి, నేర్చుకోవలసినవి చాలవున్నవి. అటువంటి సందర్భముల్లో న్యాయసమ్మతమైన, ధర్మ సమ్మతమైన విషయాలను తీసుకొనివస్తూ, ప్రతి పక్షాలకు మాత్రమే కాకుండా, ప్రభుత్వ పక్షములో వున్న మా పోటివారికి కూడా అవకాశాన్ని ఇస్తూ ప్రోత్సహించవలసినదిగా ప్రార్థిస్తున్నాను. భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుతూ, తమరు ఏకగ్రీవముగా ఎన్నిక అయినందుకు ధన్యవాదాలు తెల్పుతూ శలవు తీసుకొంటున్నాను.

Smt. Padma Bhaskara Reddy (Gorantla) :- Mr. Speaker, Sir: Let me first of all congratulate you on my behalf and on be half of the people of Anantapur District for having been unanimously elected as Speaker. The fact that you are unanimously elected for a second term shows that you must have been an impartial judge to all the parties. I am sure you will conduct yourself in the same way during this term also. May God give you perfect health during the many years to come.

శ్రీ వై. చెన్నయ్య (రేపల్లె) :- అధ్యక్షా, మిమ్ములను కాంగ్రెసు పార్టీ వారే గాక ఇక్కడ కూడ సభ్యులందరు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకొన్నందుకు తమను అభినందిస్తున్నాను. సుబ్బారెడ్డిగారూ, అంటే మీరూ నేనూ కూడా 55 నుండి 62 వరకూ ఇక్కడ వున్నాము. మీరు 62 లో గెలుపొంది స్పీకర్ పదవి అలంకరించారు. నేను 62 నుండి విశ్రాంతి తీసుకొన్నాను. మా వోటర్లు నాకు విశ్రాంతి ఇచ్చారు. తిరిగి ఇప్పుడు నన్ను దాదాపు 67 వేలఓట్ల మెజారిటీతో గెలిపించారు మా రేపల్లె ప్రజల తరఫున తమకు నా అభివందనలు అర్పిస్తూ తమకు ఆయురారోగ్యములు ప్రసాదించవలసిందని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— అధ్యక్షా, ఈ శాసనసభకు అధ్యక్షులుగా మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు అభినందిస్తున్నాను. కాని అది శాసనసభ్యుల వాంఛ కాదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే మీరు మంత్రివర్గంలో చేరలేదనే వార్త విన్నాము, మీరు మంత్రులుగా వుండేకంటే అధ్యక్షులుగా వుంటేనే కార్యక్రమాలు సమర్థవంతంగా చేయగలరు. శాసన సభాపతికి మీకంటే వేరే సమర్థులు లేరు కనుక బ్రహ్మానందరెడ్డిగారు మిమ్మల్ని మంత్రిగా తీసికోకుండా స్పీకర్ గా వుంచేట్లు చేయాలని ప్రజలలో వాంఛబయలు దేరింది. దీనికి తోడు ఇక్కడ అన్నిపక్షాలవారూ కూడా మిమ్ములను ఏకగ్రీవంగానే ఎన్నుకొన్నారు ఇదివరకుకూడ మీరు ఎంత సమర్థవంతంగా కార్యక్రమాలను నడిపించిందీ అచ్చన్నగారు, నాగిరెడ్డిగారు చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఎంత గగోలుపుట్టినా మన అసెంబ్లీలో మాత్రం ఎంతో శాంతంగా, హుందాతనంగా మీరు కార్యక్రమాలను నడిపించారు. అని వీరు చెప్పారు. అయినా ఒక అనుమానం వెలిబుచ్చారు. 5 సంవత్సరాలు అనుభవించిన తరువాతకూడా ఎందుకు అనుమానించారో అర్థంకావటంలేదు. ఓట్లు ఎక్కువ వున్నాయి కాబట్టి ఎక్కువకాలము ఇవ్వాలని ఎందుకు అడగవలసివచ్చింది ? 5 సంవత్సరాల అనుభవం చూశాక కూడా వారు అలాకోరటం వల్ల వారు చెప్పిన మాటలకు వ్యతిరేకార్థం వస్తుందేమో ఆలోచించాలి కొత్తగా ఎన్నికై వచ్చినవారు చెప్పినా అర్థంవుంది కాని 5 సంవత్సరాలు ఇక్కడ సభ్యులుగా వుండి మీ అధ్యక్షత క్రింద కార్యక్రమాలను రుచి చూసికూడా ఈనాడు ఇలా చెప్పారంటే దీనికి కారణం నాకు తెలియటం లేదు. గత అనుభవం చూశాక—మళ్ళీ రాజీనామా ఇవ్వాలని కోరవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? దాన్ని బట్టి మీరు నిష్పక్షపాతంగా వ్యవహరించలేదనే అర్థం కల్పిస్తోంది. గతసారి నేను ఇన్డిపెండెంటుగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నాను. నాకు కావలసినంత time ఇచ్చారు. మనుష్యులను బట్టి కావలసినంత Speaker time ఇవ్వరు. మనం చెప్పే విషయాలను బట్టి ఇస్తారు. గత

అయిదు సంవత్సరాలు ఎంతో హుందాగా, సమర్థవంతంగా కార్యక్రమాలు నడిపిన మీరు ఈ సారి అంతకంటె ఎక్కువ హుందాగా, సమర్థవంతంగా కార్యక్రమాలు నడిపిస్తారని ఆశిస్తూ, అందుకు తగిన ఆయురారోగ్యాలు భగవంతుడు మీకు ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను

శ్రీమతి ఆర్. రత్నమ్మ (రామాయణపేట) :— అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయినందుకు తమను అభినందిస్తున్నాను. ఇంతకు ముందు అయిదు సంవత్సరాలు ఎంతో శాంతిగా ఈ సభను తమరు నడిపి ఎంతో కీర్తి తెచ్చుకున్నారు. అప్పుడు స్త్రీల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ తమరు మేము కోరిన వెంటనే అవకాశం ఇచ్చేవారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ జి. విష్ణుమూర్తి (చింతలపూడి) :—అధ్యక్షా. స్వాతంత్ర్య పోరాట సమయంలో డిటెన్యూ శిబిరాల్లో మీతో వున్న కొద్ది కాలంలో మీవద్ద ఎన్నో మంచి విషయాలు నేర్చుకోవటం జరిగింది. మీలోని నిరాడంబరత మావంటి వారికి ఆదర్శప్రాయమైనది. గత అయిదు సంవత్సరాల్లో మీరు ప్రతిపక్షాల, ప్రభుత్వపక్షం మన్నలను పొంది ప్రజాస్వామ్యం ఎడ మీరు చూపిన ఆదరం మన దేశానికేగాక ఇతర దేశాలకుకూడ ఆదర్శమైనది ఇక్కడ అనేక మంది మేధావులు వున్నారు. ఎవరికి ఎటువంటి స్థానం ఇవ్వాలనేది మీరు నిర్ణయించ వలసిన విషయం షష్టి పూర్తి చేసుకొన్న మీరు తరువాత ఉత్సవాలను కూడా ఆనందంగా జరుపుకొని దీర్ఘాయురారోగ్యాలతో వుండాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆంధ్ర దేశంలోని కార్యకర్తలు, స్వతంత్ర్య యోధుల తరపున మిమ్మల్ని అభినందిస్తున్నాను.

శ్రీ జి. సత్యనారాయణరావు (ఎల్లందు) :— అధ్యక్షా, ఈరోజు తమరు ఈ సభకు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నా హర్షాన్ని తెలియపరుస్తున్నాను. గత అయిదు సంవత్సరములలో తమరు ఏవైతే సత్సాంప్రదాయాలు స్థాపించారో ఏవైతే పార్లమెంటరీ సూత్రాలకు అనుగుణంగా ప్రవర్తించారో, వాటి మూలంగానే తమరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు అనేదే అందులకు కారణం. తమరు ప్రఖ్యాతి చెందినటువంటి లాయరు మహాశయులు, వర్తమానమున మన మనదేశములో మితవాద, అతివాద పార్టీలు కాంగ్రెసు పార్టీలు ప్రభుత్వాలు స్థాపితమయ్యాయి. ఈ నాడు ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల పురోగమనం చెందుతూ ఉన్నదని మనం నిరూపించుకోవలసి యున్నది. మనకు ఉన్నటువంటి రాజ్యాంగ ప్రణాళిక రీత్యా, పార్లమెంటరీ సాంప్రదాయాన్ని చూపించుకొంటూ చాలా మంచి సాంప్రదాయాలను నిలబెట్టుకొంటూ ఉండాలి. ఈ సంవత్సరం నూతనంగా ఎన్నికై వచ్చినటువంటి శాసన సభ్యులకు అన్ని విధాలా మాట్లాడడానికి అవకాశాలు ఇవ్వవలెనని మిమ్ములను కోరుతూ, తమకు భగవంతుడు ఆయురారోగ్యములు ఇవ్వవలెనని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సభానాయకులు గౌరవనీయులైన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారూ, ప్రతిపక్షుల నాయకులు అచ్చన్నగారూ, వేమయ్యగారూ

నాగిరెడ్డిగారూ, శ్రీమతి ఈశ్వరీబాయిగారూ, గౌరవ సభ్యులారా! అయిదు సంవత్సరముల క్రితం 1962 మార్చి నెలలో నన్ను ఈ సభాధ్యక్షుని పదవికి ఏకగ్రీవంగా అప్పుడు ఉన్నటువంటి సభ్యులు ఎన్నుకొన్నారు. ఈ అయిదు సంవత్సరాల కాలములో నాశక్తి కొలది ఈ సభ యొక్క మంచి సాంప్రదాయాలను కాపాడుకొంటూ నిష్పాక్షిక బుద్ధితో న్యాయంగా ప్రవర్తించడానికి ప్రయత్నం చేసినాను. కొంతవరకు సభ్యులు నాయెడల చూపించినటువంటి సహకారముతో అయితేనేమి, సానుభూతితో అయితేనేమి, నావిధి నిర్వహణలో నేను కృతకృత్యుడనైనానని భావిస్తున్నాను. అయిదు సంవత్సరములు అయిన తరువాత మిత్రులు లచ్చన్నగారు చెప్పినట్లు, ఒక పార్టీ తరఫున కాకుండా నేను పార్టీలకు అతీతంగా ఉంటూ స్వతంత్రుడుగా పోటీ చేస్తే చాలా బాగుండేది. ఇప్పటికి కూడా, ఇంగ్లాండు దేశములో కొన్ని మంచి సాంప్రదాయాలు వాళ్లు నెలకొల్పుకొని ఈ నాటికి కూడా వాళ్లు ఆ సాంప్రదాయాలను అమలుపరుస్తున్నారు. వారి సాంప్రదాయాలను అనుసరించి Once a Speaker always a Speaker ఒక సారి సభాధ్యక్ష పదవికి ఎన్నికైనటువంటివారు బహుశా వారు జీవితాంతము వరకు వారు ఆరోగ్యవంతులుగా ఉంటె మాత్రము, తప్పకుండా వారినే Speakerగా ఎన్నుకొంటారు రెండవది అక్కడ ఉన్నటువంటి సాంప్రదాయాన్ని అనుసరించి, స్పీకరు పోటి చేసేటప్పుడు, ఒక పార్టీ తరఫున కాకుండా స్వతంత్రుడుగా పోటీ చేస్తాడు. స్పీకరుగా ఉన్నటువంటి అభ్యర్థి గ్రామ గ్రామానికి పోయి వోటరు మహాశయులను ఆశ్రయించి మీ వోట్లు ఇవ్వవలెనని అడగటం అక్కడ సాంప్రదాయం కాదు. ఒక వినతి పత్రము, ఒక విజ్ఞాపన, ఒక appeal వోటర్లకు చేసుకొంటాడు అనగా ఒక కర పత్రము ద్వారా నేను మరల మీ నియోజకవర్గము నుండి మెంబరు కాదలచుకొన్నాను, మీ యొక్క శ్రేయస్సు, మీ యొక్క కష్టసుఖాలన్నీ నేను దృష్టిలో పెట్టుకొని నాశక్తివంచన లేకుండా నేను మీకు సేవ చేస్తాను, కాబట్టి మీరు నన్ను తప్పకుండా బలపరచవలసిందని ఒక వినతి పత్రమును పంపించుకొంటారు. కాని మన దేశములో ఆ సాంప్రదాయాలను ఏ రాష్ట్రములోను పాటించడంలేదు. నేను మరీ పోటీ చేయకముందు, కాంగ్రెసు పార్టీకి అనుమతి పత్రానికి దరఖాస్తు పంపకముందు, ఈ విషయాన్ని గురించి తీవ్రంగా ఆలోచించాను కాని దేశములో ఎప్పుడు కూడా స్పీకరు పదవిలో ఉన్నటు వంటివారు స్వతంత్రులుగా పోటీ చేయని కారణం చేత ఈ సాంప్రదాయాన్ని మన దేశములో మన పార్టీలు కానివ్వండి, ప్రజలు కానివ్వండి, పాటించనటువంటి కారణం చేత బహుశా నేను స్వతంత్రుడుగా పోటీ చేసినప్పటికి కూడా మరి ప్రజలు నన్ను బలపరచరేమో అనే కారణంచేత నేను తిరిగి కాంగ్రెసుపార్టీకి అనుమతి పత్రానికి దరఖాస్తు చేయడం జరిగింది నవంబరు ఆఖరు సమావేశములో రాజకీయ పార్టీలకు చెందినటువంటి పెద్దలందరు కూడా తిరిగి నేను ఏకగ్రీవముగా ఈ శాసనసభకు శాసన సభ్యుడుగా ఎన్నిక కావలెనని వారి అభిప్రాయము కూడా వ్యక్తపరచారు. కాని మన రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతి వోటరు కూడా ఒక వయస్సు మీరిన తరువాత, స్వతంత్రుడుగా పోటీ చేసేటటువంటి హక్కు.

అధికారము కలిగి వున్నాడు. కాబట్టి ఎవరైనా independentగా పోటీ చేస్తారు అనేటటువంటి అభిప్రాయముతో నేను మరల కాంగ్రెసుపార్టీలో చేరడమున్నా, వారు ticket ఇచ్చిన తరువాత పోటీ చేయడమూ జరిగింది. మరి ఈ సాంప్రదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఒక independent కూడా పోటీ చేయడం కూడా జరిగింది. బహుశా ఆ విషయాలన్నీ మీరు పత్రికల ద్వారా తెలుసుకొని ఉంటారు. మీరు చెప్పినటువంటి ఈ సాంప్రదాయాన్ని పాటిస్తే చాలా మంచిదని నేను కూడా అభిప్రాయపడుతున్నాను. మరి అచ్చన్నగారు, నాగిరెడ్డిగారు నేను వెంటనే కాంగ్రెసు పార్టీకి రాజీనామా సమర్పించవలసిందిగా వారు సూచన చేశారు. రాజీనామా సమర్పించినా, సమర్పించకపోయినా కూడా ప్రజాస్వామ్యదేశాలలో సభాధ్యక్షుని పదవికి ఎన్నుకోబడినటువంటి వ్యక్తి రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండవలసినటు వంటిది ధర్మం మరి ఆ సాంప్రదాయం ఉండినది కాబట్టి, గడచిన అయిదు సంవత్సరాలలో నేను కాంగ్రెస్ పార్టీకి ఏలాటి సంబంధాలు లేకుండా సాధ్యమైనంతవరకు చాలా నిష్పాక్షికంగా వ్యవహరించినటువంటి విషయం మీ అందరికి తెలుసును. కాని, మీరు చేసినటువంటి సూచనను దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా వ్యవహరిస్తున్నటువంటి స్పీకర్ గారు నేను ఏకగ్రీవంగా సభాధ్యక్షుని పదవికి ఎన్నుకోబడినాను అని ప్రకటించిన వెంటనే నా రాజీనామా పత్రాన్ని కాంగ్రెసుపార్టీకి సమర్పించుకొంటూ వెంటనే రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు అయినటువంటి తిమ్మారెడ్డిగారికి పంపించి వేశాను. కాంగ్రెసుపార్టీని వదులుకొన్నాను కాని కాంగ్రెసుపార్టీ ఏ సిద్ధాంతాలకై మొదటి నుంచి పాటుపడుతూ వచ్చిందో, ఆ సిద్ధాంతాలను మాత్రము నేను మానుకొనలేదు, మానుకోను అని మనవి చేస్తున్నాను. సత్యము, ధర్మము, న్యాయము, నిష్పక్షపాత బుద్ధి— ఇవన్నీ నేను ఎప్పటికి మానుకోను. ఇవన్నీ మీరందరు కూడ తప్పకుండ దృష్టిలో పెట్టుకోవాలి. వాటన్నిటిని అనుసరించి ఈ పదవిలో ఉన్నంత కాలము— ఇదివరలో మన శాసన సభ సంపాదించుకొన్నటువంటి కీర్తి ప్రతిష్ఠలు అయితేనేమి, సత్సంప్రదాయాలు అయితేనేమి, గత అయిదు సంవత్సరాలుగా కాపాడేదానికి ప్రయత్నం చేశాను. ఆ సాంప్రదాయాలను ఇకముందుకూడ, భవిష్యత్తులో కాపాడేదానికి కృషి చేస్తానని మనవి చేసుకొంటున్నాను. మీరందరూకూడ— కాంగ్రెసుపార్టీ సభ్యులు అయితేనేమి, ప్రతిపక్షాల సభ్యులు అయితేనేమి, ఇండిపెండెంటు సభ్యులయితే నేమి— నాయెడల ఆదరాభిమానాలు చూపించి విశ్వాసం ప్రకటించి మరొకసారి యీ ఉన్నత స్థానానికి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొని గౌరవించినందులకు మీ అందరికీ నా కృతజ్ఞతలు, హృదయపూర్వక వందనములు. కొంతమంది అభి ప్రాయం— శాసనసభాధ్యక్షత పదవి చాలా సులభమైన దనుకుంటారు; మరి కొంతమంది ఇది చాలా అతికష్టమైన పదవి అని భావిస్తున్నారు. కాని ఒకటి రెండు సంవత్సరాలనుంచి దేశంలో ఉన్నటువంటి రాష్ట్రశాసనసభలలో నయితే నేమి, లోకసభలో అయితేనేమి జరుగుతున్నటువంటి సంఘటనలు, దృశ్యాలు చూస్తేమాత్రం నేను ఈ సభాధ్యక్షత పదవికి మరల ఎన్నుకోబడి జయప్రదంగా నా విధులను నిర్వర్తించగలనా అనే భయం తోచింది. కాని నాకు మీ అందరి

పైన సంపూర్ణ విశ్వాసం ఉన్నది— మీ అందరి సహకారం, సానుభూతి ఉంటే మాత్రం తప్పకుండ, జయప్రదంగా ఈ పదవిని నిర్వహించగలననే విశ్వాసం నాకు ఉన్నది. మీరందరు తప్పకుండ నాతో సహకరిస్తారని విశ్వసిస్తున్నాను, సమర్థనీయంగా ఈ పదవిని నిర్వహించాలంటే మాత్రం— స్పీకరుకు ఉండవలసిన గుణగణాలు నాలో ఉన్నవో లేవో చెప్పలేనుగాని, చాలా గుణాలు అవసరం,— judgment అనండి, tact అనండి, sense of humour అనండి, impartiality అనండి, integrity అనండి, high calibre అనండి— ఇవన్నీ అవసరం. నాలో ఎన్ని గుణాలు ఉన్నవో చెప్పజాలను. ఇప్పుడున్న 288 మంది సభ్యులలో నామినేటెడ్ మెంబరుతోకూడ కలిపి— కొంతమంది దాదాపు 90 మందివాకు ఇదివరకే తెలుసును, మరికొంతమంది 1962 కు పూర్వం సభ్యులుగా ఉండి నాకు తెలిసినవారున్నారు. కాని చాలామంది నూతనంగా ఎన్నికైనవారితో నాకు పరిచయం లేదు. అందరినీ తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తాను. వారి మనోభావాలు, మనోప్రవృత్తులు అర్థంచేసుకొనుటకు ప్రయత్నం చేస్తాను, కాని అది కష్టసాధ్యమయిన పని అని నాకు తెలుసు— 288 మంది ప్రవర్తన, మనోభావాలు ఒక్కడు తెలుసుకోవాలంటే సులభసాధ్యంకాదు. కాని మీలో ప్రతి ఒక్కరు ఒక్క స్పీకరును అర్థంచేసుకుంటేచాలు. అయినా మిమ్ములందరినీ అర్థంచేసుకొనుటకు ప్రయత్నం చేస్తాను. మీరుకూడ నన్ను అర్థం చేసుకునే ప్రయత్నం చేయవలెనని కోరుతున్నాను. విశ్వకవి శ్రీ రవీంద్రనాథ్ ఠాకూర్ చెప్పినట్లు : "The source of all calamities in the world has been due to failure to understand one another." కాబట్టి ఒకరినొకరు అర్థం చేసుకొందాము. ఇది ఒక కుటుంబంగా భావించుకొని సోదర భావంతో ప్రవర్తించుకుంటూ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్నాము. ఇకముందుకూడ ఇది ఆదర్శప్రాయమైన శాసన సభగా రూపొందించడానికి మీరూ, నేనూ,— అందరం కలసి కృషిచేయాలని మనవి చేస్తున్నాను. నాకు చాలా సంతోషం— కొత్తగా ఎన్నికైనవారిలో చాలమంది యువకులు, ఉత్సాహపరులు ఉన్నారు. నేను ఈ రోజున చర్చ చూచిన తరువాత నేను ఒక పొరపాటు పడ్డానని అనుకుంటున్నాను. గత శాసన సభలో మేధావంతులు, తెలివిపరులు, మంచి ఉపన్యాసకులు వక్తలు ఉండేవారు, బహుశ యీ శాసన సభలో అంత శక్తివంతమైనవారు ఉండరేమో నను కున్నాను. కాని ఈ చర్చ చూచిన తర్వాత, ఉపన్యాసాలు విన్న తర్వాత నా అభిప్రాయం మార్చుకోవలసి వచ్చింది. చాలా చక్కని ఉపన్యాసాలు చేస్తున్నారు, ప్రసంగాలు చేస్తున్నారు. ఇంకా చాలామంది ఉత్సాహంగా మాట్లాడుతామని కుతూహలం ప్రకటించారు. కాని సమయంలేని కారణంచేత వారికి అవకాశం యివ్వలేకపోయినందుకు చింతిస్తున్నాను. ఒక విషయం గట్టిగా, నమ్మకంగా చెప్పగలను. మీరు ఏ పక్షానికి చెందినవారైనా, ఏపక్షానికీ చెందనివారైనా— ఇండిపెండెంట్సు కానివ్వండి, ప్రభుత్వ పక్ష సభ్యులకు ఎలాంటి హక్కులు ఉంటాయో, మీకుకూడ సమానమైన హక్కులు ఉంటాయని మనవి చేస్తున్నాను. (హర్షము) వారికి ప్రత్యేక అభిమానం చూపిస్తూ మిమ్ములను నిర్లక్ష్యంగా చూస్తానని అనుకోకండి. ప్రభుత్వమును విమర్శించవలసినదే, గట్టిగా విమర్శించండి. చర్చలలో ఉద్రేకానికి, ఆవేశానికి, ఆగ్రహానికి యువకులు—

వారిలో ఉడుకురక్తం పారుతూంటుంది కాబట్టి— లోనుకావడం సహజం. టి. నాగిరెడ్డిగారు నాకు బాగా తెలుసు వారిని నేను బాగా అర్థంచేసుకున్నాను. వారుకూడ నన్ను బాగా అర్థంచేసుకున్నారు. వారు ఉద్రేకపరులైనప్పుడు, ఆవేశానికి గురిఅయినప్పుడు నేను నిగ్రహంతో ప్రవర్తిస్తూ ఉంటాను. శాంతం ఎంతైనా అవసరం. కాని వారు శాసన సభలో ఉద్రేకపరులైతే కావచ్చునుగాని బయటకుపోతే మరచిపోతారు. అది వారి గొప్పతనం. ఈర్ష్య, క్రోధం, vindictiveness లేవు ; మరచిపోతారు ; మామూలు వ్యక్తిగా, స్నేహితులుగా ప్రవర్తిస్తారు. ఆ గుణం అందరూ అలవరచుకోవాలని కోరుతున్నాను. బయటికి పోయేటప్పటికి మరచిపోవాలి. కాబట్టి భాషను ఉపయోగించడములో జాగ్రత్తగా Parliamentary language— కఠినమైన పదాలు ఉపయోగించ వచ్చును— లచ్చన్నగారు కఠినమైనభాష మాట్లాడుతారుగాని ఎప్పుడోతప్ప ఉద్దేశపూర్వకంగా unparliamentary భాష ఉపయోగిస్తారని అనుకోను. ప్రభుత్వాన్ని విమర్శించ వచ్చును, విమర్శించేటప్పుడు కఠినమైన భాష ఉపయోగించవచ్చునుగాని, unparliamentary భాష ఉపయోగించవద్దని మనవి చేస్తున్నాను. ఇదివరకంటా మన శాసనసభలో ఉన్నతస్థాయిలో ఈ చర్చలు జరుగుతూ వచ్చాయి. మనం యీ standards, ప్రమాణాలు, కాపాడుకోవాలని మనవి చేస్తున్నాను. ఒక సభ్యుడిని మందలించాలంటే నాకు కష్టమైనపని. ఒక సభ్యుడిని కఠినమైన భాష ఉపయోగించి నొప్పించాలంటే నాకు బాధ కలుగుతుంది. ఒక సభ్యుడిని అవసరమైనప్పుడు బైటికి పంపించడం నా జీవితంలో చేయలేదు అనిమనవి చేస్తున్నాను. మీకు ఎవరికైనా ఉద్రేకం వచ్చేటట్లు ఉంటే శాంతం వహించి నేను నిగ్రహం చూపిస్తాను. మీరు మితిమీరి ప్రవర్తించినప్పుడు నేను కూడ ఉద్రేకానికి లోను కావచ్చు. కాబట్టి నేను ఏదైన ఒక ఆదేశం యిచ్చినప్పుడు దయచేసి మీరు పాటించాలని నేను మనవి చేస్తున్నాను. నేను కూడ ఒకరిని నొప్పించాలనే ఉద్దేశ్యంతో ఎప్పటికీ చేయను. మనం అందరను కలిసి ఈ సాంప్రదాయాన్ని నిలబెట్టుకుంటూ, యింకా మంచి సాంప్రదాయాలను నెలకొల్పే దానికి ప్రయత్నము చేయాలని నేను మీకు మనవి చేసుకుంటూన్నాను. మంచి సాంప్రదాయాలను నెలకొల్పగలగడం మనం అందరము గర్వించవలసిన విషయము. దానికి కారణం బి. వి. సుబ్బారెడ్డిగారు కాదు, ఈ స్థానంలో ఉన్నటువంటి వారు కాదు. ఈ సభలో ఉన్న సభ్యులందరు మంచి హుందాగా ప్రవర్తించినారు, చాల గౌరవంగా ప్రవర్తించినారు కాబట్టే మనం ఈ పేరు ప్రతిష్టలు సంపాదించు కోగలిగాము అని నేను మనవి చేసుకుంటున్నాను. గున్నయ్యగారు అనుకుంటాను చెప్పారు. సోషలిస్టు పార్టీకి చెందినవారు, రిపబ్లికన్ పార్టీకి చెందినవారు, జన సంఘం పార్టీకి చెందినవారు ఒకరిద్దరు వచ్చారని చెప్పారు. వారందరికి స్వాగతం యిస్తున్నాను. చాల గర్విస్తున్నాను. ఏ పార్టీవారుగాని వారికి ఎన్ని అవకాశాలు కావాలన్నా అన్ని అవకాశాలు యిచ్చే దానికి నేను ప్రయత్నం చేస్తాను. వారికి ఒక ప్రత్యేకమైన మనవి చేయదలచుకొన్నాను ఇతర రాష్ట్ర శాసనసభలో, లోక్ సభలో అక్కడ వారి అభిప్రాయాలు ఏమో నాకు తెలియదుగాని యిక్కడ మన శాసనసభకు సంబంధించినంతవరకు మన సాంప్రదాయాలను అనుసరించి మీరు ప్రవర్తించుకుంటే బాగాఉంటుంది. దయచేసి నన్ను ఆపార్థం

చేసుకోవద్దని మనవి చేసుకుంటున్నాను. మీకు అవకాశాలు యిచ్చే విషయంలో నేను మీతో సంపూర్ణంగా సహకరిస్తాను. మీరు విమర్శించండి ఫరవాలేదు అవకాశం యిస్తాను. కాని హద్దుమీరి ప్రవర్తించవద్దని మనవి చేస్తున్నాను. అతివాద కమ్యూనిస్టు పార్టీ, ఏ కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయాలు ప్రభుత్వంవారి అభిప్రాయాలకు ఎక్కడా పొత్తు లేదు. విమర్శిస్తూనే ఉంటారు. కాని నా అనుభవంలో వారు మితిమీరి, హద్దుమీరి ఎప్పుడూ ప్రవర్తించలేదు. వారి ఎడల కఠినంగా ప్రవర్తించగే అవసరం నాకు ఎప్పుడూ ఏర్పడలేదు. అదే విధంగా యితర పార్టీలకు చెందినవారికి కూడ మనవి చేసుకుంటున్నాను. మీరందరు కూడ నా ఎడల గత శాసనసభలో చూపించిన ఆదరాభిమానాలనే భవిష్యత్‌లో కూడ చూపించాలని మనవి చేసుకుంటున్నాను. సభా అధ్యక్ష పదవిలో ఉన్నవారు ప్రజాసేవ ఎంతవరకు చేయగలుగుతారు అనే విషయాన్ని గురించి చాలమందికి సంశయాలు ఉంటున్నాయి. ప్రత్యక్షంగా కాకపోయి నప్పటికీ పరోక్షంగా ఈ సభా అధ్యక్ష పదవి ఉన్నవారు దేశసేవగాని, ప్రజా సేవగాని చేసే అవకాశం ఉన్నదని మీకు మనవి చేసుకుంటున్నాను. రాష్ట్ర శాసన సభలో చర్చలు, కార్యక్రమాలు మొదలగు యావత్తు వ్యవహారం ప్రశాంతంగా జరపగలిగి, శాంతియుతమైన వాతావరణం కలుగజేసి సమర్థనీయమైన పరిపాలన కొనసాగించే దానికి శాసనసభ అధ్యక్షుడు దోహదం కలుగచేసినట్లయితే ఆ విధంగా ప్రజాసేవ చేసేదానికి వీలు ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఈ పదవిలో ఉండి ఈ స్థానం యొక్క గౌరవప్రతిష్టలు కాపాడుకుంటూ ఈ సభ యొక్క సాంప్రదాయాలను రక్షించుకుంటూ దేశసేవ చేయవలెననే సంకల్పం నాకు ఉన్నది. నాశక్తి వంచనలేకుండా ఈ ఆశయాలను జయప్రదం పొందేలాగున కృషి చేస్తాను అని మనవి చేసుకుంటున్నాను. మరొకసారి ఈ ఉన్నతమైన పదవికి మీరందరు ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకొని గౌరవించినందుకు నా కృతజ్ఞత తెల్పుకుంటూ శెలవు తీసుకుంటూ న్నాను.

మిస్టర్ స్పీకర్ :—సాయంత్రం నాలుగు గంటలకు యిదే స్థలంలో మనం అందరము సమావేశం అవుదాము.

[The House then adjourned till Four of the Clock.]